
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 18, జూన్ 2026 | 16 పేజీలు






# ఖరీఫ్‌కు ముందస్తు ప్రణాళిక

లాభదాయక పంటల సాగులో రైతులను ప్రోత్సహించాలి

వ్యవసాయ అనుబంధ రంగాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

2లో

# సోలార్ ప్లాంట్ పెట్టండి... లాభాలు ఆర్జించండి

## ఏటా రూ.50 లక్షలు ఆర్జించే అవకాశం



- నాబార్డు ద్వారా రుణం పొందండి
- సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 1 శాతం వడ్డీకే రుణాలు
- సహకార సంఘాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు
- వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడి
- జన ఔషధి కేంద్రాలను వినియోగించుకోవాలని పిలుపు

2లో

చొప్పదండి,ప్రభాతవార్త: సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 1 మెగావాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ఒక్కో సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.50 లక్షల ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. సక్రమంగా ఈఎంఐ చెల్లించే సహకార సంఘాలకు 1 శాతం వడ్డీకే రుణాలు లభిస్తాయన్నారు. బుధవారం చొప్పదండి పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మొదట జన ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. జన ఔషధి కేంద్రానికి వస్తున్న ఆదరణపై ఆరా తీశారు. అతి తక్కువ ఖర్చుతో జన ఔషధిలో మందులు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.



2లో

# ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలతో శ్రీధర్ బాబు సమీక్ష
- ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణుల పాత్రపై దిశానిర్దేశం
- క్షేత్రస్థాయిలో సమన్వయానికి కార్యాచరణ సిద్ధం
- రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన రామగుండం నాయకులు
- అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చ

గోదావరిఖని , ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా కొన సాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహిం చింది. హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో గల తాజ్ కృష్ణ హోటల్‌లో బుధవారం సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్న సమీక్షా సమావేశం జరిగింది.



## జిల్లాలో రైతులకు సరిపడా

2లో

# యూరియా నిల్వలు..

ఎరువుల గోదాంలు, విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు.

# సోలార్ ప్లాంట్ పెట్టండి... లాభాలు ఆర్జించండి

**ఏటా రూ.50 లక్షలు ఆర్జించే అవకాశం**

**నాబార్డు ద్వారా రుణం పొందండి**

**సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 1 శాతం వడ్డీకే రుణాలు**

**సహకార సంఘాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**

**వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడి**

**జన ఔషధి కేంద్రాలను వినియోగించుకోవాలని పిలుపు**

**చొప్పదండి,ప్రభాతవార్త:** సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 1 మెగావాట్ సామర్థంతో ఏర్పాటు చేసే ఒక్కో సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.50 లక్షల ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. సక్రమంగా ఈఎంఐ చెల్లించే సహకార సంఘాలకు 1 శాతం వడ్డీకే రుణాలు లభిస్తాయన్నారు. బుధవారం చొప్పదండి పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మొదట జన ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. జన ఔషధి కేంద్రానికి వస్తున్న ఆదరణపై ఆరా తీశారు. అతి తక్కువ ఖర్చుతో జన ఔషధిలో మందులు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం చొప్పదండి శివారులో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయిన ఖర్చు, రుణం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పీఎం కుసుం పథకంలో భాగంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటును ప్రోత్సహిస్తోందన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన వ్యయంలో 80 శాతానికిపైగా నాబార్డు రుణ సౌకర్యం కల్పిస్తోందని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిసారి చొప్పదండిలోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడం అభినందనీయం. ఈ ప్లాంట్ ధ్వారా 1 మెగావాట్ కరెంట్ ను ఉత్పత్తి చేయవచ్చు. ఒక్కో యూనిట్ ను 3 రూపాయల చొప్పున విద్యుత్ డిస్కంలు కొనుగోలు చేస్తాయని వాస్తవానికి 1 మెగావాట్ ఉత్పత్తి కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చు 3 కోట్ల 80 లక్షల రూపాయలు. సహకార సంఘం 40 లక్షలు వెచ్చించాలి. మిగిలిన 3 కోట్ల 40 లక్షల రూపాయలను నాబార్డ్ సంస్థ రుణం రూపంలో ఇస్తోందని, వడ్డీ 4 శాతం ఒకవేళ సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 3 శాతం వడ్డీని తిరిగి చెల్లిస్తుందన్నారు. అంటే



ఒక శాతానికే లోన్ వచ్చినట్లవుతుందని, సోలార్ ప్లాంట్ ద్వారా ఒక్కో సహకార సంఘానికి ఏటా 50 లక్షల ఆదాయం సంపాదించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 5 సోలార్ ప్లాంట్లు మాత్రమే ఏర్పాటయ్యాయని, అందులో కరీంనగర్ లోని చొప్పదండిలో ఏర్పాటైంది కాగా మిగిలినవి పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు అయ్యాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని ఆదాయం సమకూర్చుకోవాలని, కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా పెట్టుకుంటే 9 శాతం వడ్డీతో రుణం లభిస్తుది. సక్రమంగా కడితే 3 శాతం మినహాయింపు ఉంటుందని, సోలార్ ప్లాంట్ పెట్టుకోవాలంటే 3 ఎకరాల స్థలం అవసరం. తద్వారా 1 మెగావాట్ కరెంట్ ఉత్పత్తి అవుతుంది. ఏటా పెద్ద ఎత్తున ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. భూమి లభ్యత కలిగిన వారు వెంటనే సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని బండి సంజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, కౌన్సిలర్లు రాజన్నల రాజు ,జిట్ట మంగ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గొల్ల గట్టయ్య , గుండేటి శివశంకర్ మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, చల్ల అనుష్ మాజీ సర్పంచ్ గుంట రవి, మాజీ ఎంపిటిసి తోట కోటేష్, , యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం గంగు సంపత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఏనుగు దామోదర్ రెడ్డి, కళ్లెం మనీష్ రెడ్డి ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మడిపల్లి రాజు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు తిరుపతి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య మాజీ మండలం అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, బత్తిని ప్రశాంత్ ఊకంటి నరసింహారెడ్డి , గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం సమరసింహారెడ్డి, విలాసాగరం అంజయ్య జక్కుల శంకర్, దొంతి సారపు సంపత్, గాండ్ల సతీష్ అంజయ్య, రాపల్లి శ్రీనివాస్, దుశాంత్ రెడ్డి, అనుకారి సాయి కృష్ణ, గుండె వెంకటేష్, సింగసాని రాములు, గస్కంటి రవి సాదుల రమేష్ దయ్యాల శేఖర్ , వెంకటరమణ గాండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్‌కు ముందస్తు ప్రణాళిక

**లాభదాయక పంటల సాగులో రైతులను ప్రోత్సహించాలి**

**వ్యవసాయ అనుబంధ రంగాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** సాంకేతికత, ముందస్తు ప్రణాళికలతో వానాకాలం వ్యవసాయానికి సిద్ధం కావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.వ్యవసాయం, దాని అనుబంధ రంగాలైన పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవన శాఖల ప్రస్తుత పరిస్థితి, రాబోయే ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల సవాళ్లను తట్టుకుంటూ, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించి, నికర ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా అధికారులు సరైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని అన్నారు. తృణధాన్యాలు, నూనెగింజలు, పత్తి సాగు పెరిగేలా చూడాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వస్తున్నందున ఆ పంటతో తయారయ్యే ఉత్పత్తి పరిశ్రమలు ఏర్పాటును జిల్లాలో ప్రోత్సహించాలన్నారు. నాణ్యత గల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు వాతావరణ అంచనాలు తెలియజేయాలని, యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. వ్యవసాయేతర రంగాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీ పథకాలపై రైతులకు గ్రామాల వారిగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అందిస్తున్న పథకాలను వివరించే వాల్ పోస్టర్లు ముద్రించి.. రైతు వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు, పూల తోటలు, ఆయిల్ సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతుల విజయ గాధలను, గ్రామాల్లో వివరించడం ద్వారా వారు సైతం పంటలు సాగు చేసేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు. చేప పిల్లల విత్తనాల విడుదల సకాలంలో జరిగేలా ఇప్పటినుండే సన్నద్ధం కావాలని తెలిపారు. పశు సంపద అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, పశువుల ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి విజయభారతి, పశుసంవర్ధక శాఖ అధికారి లింగారెడ్డి, ఆత్మ పిడి చత్రు నాయక్, మార్క్ఫెడ్ డిఎం గౌరీ నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలతో శ్రీధర్ బాబు సమీక్ష**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణుల పాత్రపై దిశానిర్దేశం**

**క్షేత్రస్థాయిలో సమన్వయానికి కార్యాచరణ సిద్ధం**

**రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన రామగుండం నాయకులు**

**అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చ**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించింది. హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో గల తాజ్ కృష్ణ హోటల్‌లో బుధవారం సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్న సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులు, పార్టీ శ్రేణుల బాధ్యతలు, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు గట్ల రమేష్, ఎండీ ముస్తఫా, ధూళికట్ట సతీష్‌లు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలు, పార్టీ వ్యవహారాలపై చర్చించినట్లు తెలిసింది.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత చేరువ చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పనితీరును గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, క్షేత్రస్థాయి నాయకత్వం మధ్య సమన్వయమే రాబోయే రోజుల్లో ప్రధాన లక్ష్యంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.



# జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**ఎరువుల గోదాంలు, విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు. జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం మరియు తదితరులు ఉన్నారు.





# రాజకీయాలు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

జగిత్యాల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి

కేంద్ర విద్యాలయ స్థలం కేటాయింపును అడ్డుకుంటున్నది ఎవరు..?

**చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి**

**జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాజకీయాలు కాకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జిభోగ శ్రావణి మండిపడ్డారుబీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ, అధికారిక కార్యక్రమంలో కనీస మర్యాదలను పాటించకుండా ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమని అన్నారు. సభా మర్యాదల గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో పెయిడ్ బ్యాచ్‌లతో పార్టీ నినాదాలు చేయించడం, కావాలనే రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించడం కాంగ్రెస్ నాయకులకే అలవాటైందని విమర్శించారు.గత పాలకులు హుందాతనంతో వ్యవహరించారని, వారిని చూసైనా ప్రస్తుత ప్రజాప్రతినిధులు నేర్చుకోవాలని సూచించారు. తాను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా కార్యక్రమాన్ని ముగించిన విషయాన్ని గుర్తు చేశారు.కోరుట్ల పట్టణం అభివృద్ధి, జగిత్యాల పట్టణం అభివృద్ధి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉన్న సమయంలో సెంట్రల్ డివైడర్లను రాళ్లతో కాకుండా కాంక్రీట్‌తో నిర్మించాలని అధికారులకు లేఖ రాసింది మీరే కాదా అని ప్రశ్నించారు.గతంలో ఎంపీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తానని చెప్పి కేంద్ర మంత్రులను కూడా కలిపించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే స్వార్థ రాజకీయాల కారణంగానే కేంద్ర విద్యాలయానికి వాలంటరీ స్థలాన్ని కేటాయించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.వాలంటరీ స్థలంలో జరుగుతున్న అక్రమ



ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అమృత్ 2.0 పథకం కింద రాయికల్‌కు రూ.15 కోట్లు, జగిత్యాలకు రూ.38.60 కోట్లు మంజూరైనా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచినా పనులు ముందుకు సాగకపోవడం దురదృష్టకరమన్నారు.యావర్ రోడ్ విస్తరణ విషయంలో ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. రోడ్డును 100 అడుగులకు విస్తరించేందుకు గెజిట్ ఇప్పటికే విడుదలైందని, కొలతలు పూర్తయ్యి సంబంధిత ఏజెన్సీకి చెల్లింపులు కూడా జరిగాయని తెలిపారు. అయినప్పటికీ కొత్తగా కొలతల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు.అవసరమైతే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటానని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుని ప్రజల మధ్య తిరగాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే రాజకీయ బాగోతాలను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకొస్తామని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, సిరిపురపు శ్రీనివాస్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, దూరిశెట్టి మమత, ఒడ్నాల రమేష్, గుండేటి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత

-బిజెపి మండలాధ్యక్షుడు బాలాజీ



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మొక్కలు నాటడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షి ంచడం మన అందరి బాధ్యత అని బిజెపి మండలాధ్యక్షుడు మిర్యాల్కార్ బాలాజీ సూచించారు. బుధవారం మండలంలోని పల్లిమక్త గ్రామంలోని పెద్దమ్మ ఆలయ పరిసరాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటిన అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన దేశ ప్రధానిగా 12 సంవత్సరాల పూర్తి చేసిన సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటడంతో పాటు సంక్షేమ పథకాలు తెలిపే పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుకు చెందారని, బిజెపి పార్టీ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని, సబ్బండ వర్గాలు అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సీనియర్ నాయకులు వెలిశాల రవి, తీగల రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జిన్నా అనిల్,,మల్లబోయిని విజయ్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు జిన్నా రమేష్, ఎనిగంటి రాజేశం, నందగిరి విష్ణు, ఛిద్రవేణి నరేష్, ఎనిగంటి సురేష్, చిద్రవేణి పరశురాములు, జిన్నా పరశురాములు, చిద్రవేణి తిరుపతి, చింతకుంట సత్తయ్య, ఎనిగంటి స్వామి, ఎనిగంటి మల్లికార్జున్, జిన్నా పేదయ్యాలు ఉ న్నారు.

## రహదారికి మరమ్మత్తులు



**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పోచమ్మ గుడికి వెళ్లే రహదారికి గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం మరమ్మత్తులు చేపట్టారు, పోచమ్మ గుడికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారడంతో మట్టితో గుంతలను కూల్చారు, అలాగే పోచమ్మ ఆలయం వద్ద మరమ్మత్తులు చేపట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు మానుకోవాలి

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

పునుగోటి కృష్ణారావు



**కొడిమ్యాల, ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్ రావుపేట, రాంసాగర్ గ్రామాల మధ్య కొనసాగుతున్న భూ వివాదం నేపథ్యంలో తనపై వస్తున్న ఆరోపణలను హిమ్మత్రావుపేట గ్రామా ఉప సర్పంచ్ పునుగోటి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. బుధవారం గ్రామస్తులు, విలేకరుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తన వాదనను వివరించారు. ఇటీవల కొందరు వ్యక్తులు తనను లక్ష ్యంగా చేసుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సర్వే నంబర్లు 545, 551లో ఉన్న 22 ఎకరాల 23 గుంటల భూమికి సంబంధించి వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. కృష్ణారావు వివరాల ప్రకారం ఈ భూమిని తన తండ్రి స్వర్గీయ పునుగోటి నారాయణరావు 1973-74 సంవత్సరాల్లో సాదా బైనామా ద్వారా కొనుగోలు చేశారని, అప్పటి నుంచి శిస్తులు చెల్లిస్తూ అనుభవదారుగా కొనసాగారని తెలిపారు. అనంతరం 1983-84 సంవత్సరాల్లో భూమి తన పేరుపై ఆర్ఓఆర్ పట్టాగా నమోదైందని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు 30 సంవత్సరాల క్రితం ఇతర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలను తాను బెదిరించి స్వాధీనం చేసుకుని, భూమిని ఇతరులకు విక్రయించానని చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. అంతేకాకుండా, గ్రామాభివృద్ధి పట్ల తమ కుటుంబ నిబద్ధతకు నిదర్శనంగా 2014లో సర్వే నంబర్ 545లోని మూడు ఎకరాల భూమిని వాటర్‌షెడ్ కార్యక్రమం కోసం కేటాయించామని, ఆ భూమిలో చెరువు నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ ప్రయోజనాల కోసం స్వచ్ఛందంగా భూమిని ఇచ్చిన తమ కుటుంబంపై ఇప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. తన తండ్రిపై గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు చేసి కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా, ఎవరైనా వ్యక్తిగత కక్షలతో లేదా రాజకీయ ఉద్దేశాలతో అసత్య ఆరోపణలు కొనసాగిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించి పరువునష్టం దావా సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పునుగోటి కృష్ణారావు హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ చౌకదరల దుకాణం డీలర్, ఆత్మనగర్ మాజీ సర్పంచ్ చిలివేరి వనమాల భర్త చిలివేరి సత్యనారాయణ (వీడియో సత్యం)గుండె పోటుతో మృతి చెందగా.. బుధవారం ఆత్మకూర్ లో అంత్యక్రియలు నిర్వహించారు.సత్యం ఆత్మనగర్ గ్రామాభివృద్ధికి కృషి చేయడంతో పాటు..ప్రజలకు చౌకదరల దుకాణం ద్వారా విశిష్ట సేవలు అందించారు.సత్యం మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేయగా.. అంత్యక్రియల కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు,ఆత్మకూర్, ఆత్మ నగర్ ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

ఎండపల్లి ప్రభాతవార్త



ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మడ్డిఇందిరా, భర్త రమణ (43) ఆర్థిక ఇబ్బందుల వల్ల బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది, మంగళవారం రాత్రి పది గంటల సమయంలో కొడుకు మణికంఠ పడుకున్న తర్వాత ఇంట్లో గల ఇనుప కొక్కెరకు చీరతో ఉరి వేసుకొని మరణిం చిందని, తన మృతిపై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఆమె తమ్ముడు బైరి వినోద్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెలగటూర్ పోలీసు వారు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా అట్టి మృతి దేహానికి శవ పంచనామా నిర్వ హించారు.

## తలపై ఇటుక పడి మహిళ మృతి

ధర్మపురి,ప్రభాతవార్త:

తమ వీధిలోని ఓ ఇంటి ముందు తోటి మహిళలతో కలిసి మాట్లాడుతున్న సమయంలో బిల్డింగ్ పైన గల రేకుల షెడ్డు పైన ఉన్న సిమెంట్ ఇటుక తలపైన పడడంతో కొనపర్తి పద్మ (55) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు చెప్పిన ప్రకారం. కూలి పని చేసుకుంటూ భర్త సత్యనారాయణ తో కలిసి జీవనం సాగిస్తున్న పద్మ సాయంత్రం వేళలో తమ ఇంటి ముందు గల ఓ భవనం మెట్ల పైన పొరుగువారితో కాసేపు మాట్లాడడానికి ప్రతిరోజు కూర్చుంటుంది. బుధవారం సాయంత్రం ఎప్పటిలాగే తోటి మహిళతో మాట్లాడుతుంది.కాగా బంగ్లా పైన నిర్మించిన రేకుల షెడ్డు గాలికి ఎగిరిపోకుండా సిమెంట్ ఇటుకలను బరువు కోసం తాత్కాలికంగా ఉంచారు. తమ కూర్చున్న సమయంలో రేకుల షెడ్డుపై కోతులు ఎగరడంతో రేకులపై ఉన్న సిమెంట్ ఇటుక పైనుండి కిందపడుతూ పద్మ తల పై పడింది. దాంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. భర్త సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

**-గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ నగరంలో గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం చాకచక్యంగా పట్టుకున్నారు. నగరంలోని వావిలాలపల్లి ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ నేతృత్వంలోని బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ దాడులలో గంజాయి విక్రయిస్తున్న ప్రధాన నిందితుడు బెజ్జంకి లోకేష్ ( 22), గోపాల్‌పూర్ గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుండి భారీగా నిషేధిత పదార్థాలను, వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.22 గంజాయి ప్యాకెట్లు,4 గంజాయి చాక్లెట్లు,ఒక పల్సర్ బైక్,6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు లోకేష్‌తో పాటు ఒకే గదిలో ఉంటున్న మరో ముగ్గురు వ్యక్తులను కూడా పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. తాము క్రమం తప్పకుండా గంజాయి సేవిస్తున్నట్లు సదరు యువకులు పోలీసుల విచారణలో అంగీకరించారు.

పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న గంజాయి, బైక్ , మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల కోసం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

## కోరుట్ల మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా అరుణ్ రావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా మండలంలోని గుమ్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోరుట్ల మండల ఉపసర్పంచ్ లందరూ సమావేశమై మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుమలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు ని కోరుట్ల మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా ఐలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, యూసుఫ్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ బాసవేణి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సంగేమ్ గ్రామ ఉప సర్పంచ్ సుధవేణి మహేష్ గౌడ్, కోశాధికారిగా జోగినిపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎల్పుల అంబేద్కర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్లతో కలిసి గ్రామల అభివృద్ధికి పాటుపడుతామని, ఉపసర్పంచ్ల న్యాయపరమైన హక్కుల సాధనకై కలిసికట్టుగా కృషి చేస్తామని సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం కమిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల గ్రామ ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు.

## 12వార్డులో నీటి సమస్య తీర్చాలని కమిషనర్ కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :



వేసవికాలం దృష్ట్యా పట్టణం లోని 12వ వార్డ్ లో తీవ్రమైనటువంటి నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి సమస్యను తొలగించాలని కోరుతూ 12వ వార్డు బిజెపి ఇంచార్జ్ మేకల గణేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్ కూడా ఎండిపోయాయని, వర్షాలు కూడా లేకపోవడంతో భూగర్భజలాలు అడగంటి పోవడం వలన కొత్త బోర్లు 1000 ఫీట్లు వేసిన కూడా నీటి జాడలు కనబడడం లేదన్నారు. మిషన్ భగీరథ వాటర్ కూడా ఎక్కువ సమయం రావడం లేదని, కనీసం ఒక గంటన్నర వచ్చేలా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ట్యాంకర్లు కూడా సరిగా రావడం లేదన్నారు. ప్రజలకు సరిపడా 3 ట్యాంకర్లు ఏర్పాటు చేసి 12వ వార్డ్ ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు. వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చాకచక్యంతో ఆటో చోరీ కేసు ఛేదన నిందితుడి అరెస్టు, ఆటో స్వాధీనం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆటో చోరీ కేసును కోరుట్ల పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి, దొంగిలించబడిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 16న మొహమ్మద్ అజర్ అనే వ్యక్తి తన ప్యాసింజర్ ఆటో రిక్షా నెం. గిళీ02 గీతీ7230 ను ఈనెల 15 న కోరుట్ల రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశంలో ఉంచి కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్కు వెళ్లగా, తిరిగి వచ్చేసరికి ఆటో కనిపించలేదని కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కోరుట్ల పోలీసులు ప్రత్యేక బృందాలతో వాహన తనిఖీలు నిర్వహించగా ఈ నెల 17న వేములవాడ రోడ్డులో అనుమానస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అతను ఖాలిద్ బిన్ మహమ్మద్ నిందితుడు న కోరుట్ల రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశం నుండి గిళీ02గీతీ7230 నెంబరు గల ప్యాసింజర్ ఆటోను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం ఆ ఆటోను అల్లమయ్యగుట్ట శివారులో దాచిపెట్టి నార్సింగి వెళ్లినట్లు తెలిపాడు. నిందితుడి దగ్గర నుండి దొంగిలించబడిన ఆటోను స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా, రిమాండ్కు తరలించారు. జిల్లా ప్రజలు తమ వాహనాలను భద్రంగా పార్కింగ్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరుట్ల పోలీసులు సూచించారు.

## మల్యాలలో బాధ్యతలు చేపట్టిన ఎస్సై సందీప్

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ కుమార్ బదిలీ కాగా, ఆయన స్థానంలో కొడిమ్యాల ఎస్ఐ సందీప్ ను నియమించారు, ఈ మేరకు బుధవారం ఎస్సై సందీప్ మల్యాల పోలీస్ స్టేషన్ లో బాధ్యతలను చేపట్టారు, నూతనంగా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా కొండగట్టులోని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, అంతేకాకుండా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా పోలీసు ఉన్నతాధికారులైన ఎస్పీ, డి.ఎస్.పి, సీఐ లను కలిశా రు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు,

## అవినీతి ఆరోపణల నేపథ్యంలో మెట్పల్లి టౌన్ ప్లానింగ్ అధికారి సస్పెన్షన్

### అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సస్పెండ్

మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్పల్లి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రప్రసాద్ను అలాగే అవుట్సోర్సింగ్ ఉద్యోగి లింబాద్రి ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై అవినీతి అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు అందడంతో జిల్లా యంత్రాంగం విచారణ చేపట్టినట్లు సమాచారం. ఫిర్యాదులపై ప్రాథమిక స్థాయిలో నిర్వహించిన విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన అనుమతులు, ఇతర పరిపాలనా వ్యవహారాల్లో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అలాగే ఔట్సోర్సింగ్ సిబ్బంది లింబాద్రిని కూడా కలెక్టర్ సస్పెండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు ఇన్చార్జిగా అబ్దుల్ జాకీర్ నియామకం



మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు ఇన్చార్జిగా అబ్దుల్ జాకీర్ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ నియమించారు. బుధవారం నియామక పత్రాన్ని జకీర్ కు అందజేశారుఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైసొద్దీన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించే లక్ష్యంతో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అబ్దుల్ జాకీర్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, సేవాదళ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, రాజగోపాల్, దానిపల్లి గణేష్, దిలీప్, బుర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన అందరి బాధ్యత

**నెల్లికుదురు జూన్ 16 ప్రభాతవార్త :** గంజాయి మహమ్మారి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు మంగళవారం పోలీసు శాఖ విడుదల చేసిన గంజాయి సమాచారం ఇవ్వండి రూ, 5 వేల బహుమతి పొందండి అనే గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో స్వయంగా పోస్టర్లను గోడలకు అంటించారు ఈ సందర్భంగా మాట్లాడారు యువత గంజాయి మత్తులో పడి చదువులను వదిలేసి భవిష్యత్తును గాలికి వదిలేసి వ్యసనపరులుగా మారుతున్నారని అనేక అనర్థాలకు మూలమైన గంజాయిని పండించినా , అక్రమ రవాణా చేసినా, దానికి అలవాటు పడినా బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలు తమ వంతు బాధ్యతగా గంజాయిని ఏ రూపంలో చూసిన పోలీసులకు సమాచారం అందించి తగిన పారితోషికం పొందాలని మండల ప్రజలకు సూచించారు




## పేకాటరాయళ్ల అరెస్ట్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల పోలీస్ స్టేషన్ కు నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల పోలీస్ ఐలాపూర్ గ్రామ శివారులో దాడులు నిర్వహించగా, అక్కడ అక్రమంగా పేకాట ఆడుచున్న 6 మంది వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి పేకాట నిర్వహణకు ఉపయోగించిన నగదు రూ.12వేల 280, 6 మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించబడుతోంది. ప్రజలు ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి జూద కార్యకలాపాలలో పాల్గొనరాదని కోరుట్ల పోలీసులు సూచించారు. అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## గుడిసెల సర్వే రీవెరిఫికేషన్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు - "గుడిసెల రహిత తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా గుడిసెల సర్వే రీ వెరిఫికేషన్ ప్రక్రియను బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, కోరుట్ల మండల వ్యాప్తంగా ప్రాథమిక యాప్ సర్వేలో గుర్తించిన 94 గుడిసెల డేటాను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిస్తున్నారు. ఈ సర్వే వెరిఫికేషన్ సందర్భంగా లబ్ధిదారుడు ప్రస్తుతం ఖచ్చితంగా ఆ గుడిసెలోనే నివసిస్తూ ఉండాలని, సదరు గుడిసె కేవలం వంటగదితో కూడిన పూర్తి నివాస గృహమై ఉండాలన్నారు. సదరు కుటుంబ సభ్యులకు మరెక్కడా సొంత పక్కా ఇల్లు ఉండకూడదని, లబ్ధిదారులు తప్పనిసరిగా అదే గ్రామానికి చెందినవారై ఉండాలన్నారు. గెజిటెడ్ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసిన అనంతరం, ఈ లబ్ధిదారుల జాబితాను తీర్మానం ఆధారంగా అర్హులైన వారి తుది జాబితాను ఖరారు చేసి ఉన్నతాధికారుల లాగిన్కు పంపడం జరుగుతుందని ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రవళిక, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా చేసుకోవాలి

**-కలెక్టర్ కె.హరిత**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 17, ప్రభాతవార్త :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తపాలా శాఖలో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పాలసీ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జీవన్ జ్యోతి బీమాదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాలలోని ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ బ్రాంచ్ లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామానికి చెందిన సిహెచ్. లక్ష్మి మృతి చెందిన నేపథ్యంలో నామిని అయిన పెంటు బాయికి రూ. 2 లక్షల చెక్కు అందించడం జరిగిందని తెలిపారు. అదే గ్రామానికి చెందిన కనక కమల రాయల్ సుందరం పథకంలో 565 రూపాయలు ప్రీమియం చెల్లించి బీమా చేసుకున్నారని, సదరు కమల ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మృతి చెందారని, ఈమె కుమారుడు కనక సుధాకర్ కు రూ.10 లక్షల బీమా



చెక్కును అందించడం జరిగిందని తెలిపారు. తపాలా శాఖలో కేవలం సంవత్సరానికి 565 రూపాయల ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద బీమా చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 1865 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, మేనేజర్ సాగర్, రాయల్ సుందరం కంపెనీ రీజనల్ మేనేజర్ ధన్ రాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి

**నస్పూర్, జూన్ 17, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం-2005 సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులకు, ప్రజా సమాచార అధికారులకు, సహాయ ప్రజా సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టం-2005 లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ,



సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. కమిషన్ ముందు అప్పీళ్ళ పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ దరఖాస్తులను ప్రభుత్వ శాఖల వారీగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం

బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, కార్మికుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి తెలిపారు. పాలకుర్తి మండలం జీడి నగర్, కన్నాల గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులను కందుల సంధ్యారాణి, మాజీ పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి బుధవారం కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, పీఎం కిసాన్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. ప్రస్తుతం నెలకొన్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ, పండ్లు పంపిణీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొమిరె లక్ష్మణ్, కంకటి శ్రీను, మబ్బు సాయి, భీమనపల్లి రామచందర్, తాటి పాముల పవన్, తువ్వ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం

–నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు –ఏసీపీ మడత రమేష్

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లకు ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, అనుభవం, నైపుణ్యం కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించాలని యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థులను ఎక్కించే, దించే సమయంలో నిర్ణీత ప్రదేశాల్లోనే బస్సులను నిలిపివేయాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ప్రమాదకర ఓవర్‌టేకింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.మద్యం సేవించి లేదా సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడిపినట్లు గుర్తిస్తే సంబంధిత డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు చేసే తప్పిదాలకు సంబంధిత పాఠశాల లేదా కళాశాల యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ రెడ్డి, ఎన్‌టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ఐ రవికుమార్, పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో పోచమ్మ తల్లి మారుకొలుపు



**ఓదెల ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద గల పోచమ్మ గుడి నిర్మించి గత సంవత్సరం విగ్రహ ప్రతిష్ఠ చేసి అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు ఈ సంవత్సరం పోచమ్మ తల్లి మారుకొలుపు గురువారం నుండి ప్రారంభమై అదే రోజు అమ్మ వారికి బొడ్రాయి కి గంగా స్నానం సాయంత్రం బోనాలు శుక్రవారం ఉదయం బలిహరణ కార్యక్రమంతో ముగింపు ఉంటుంది అని అమ్మ వారి దయవలన ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలి అని పంటలు మంచిగా పండాలని స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ వార్డ్ సభ్యులు రాపెల్లి రాజయ్య,సురేష్,అనిల్, సారయ్య,రాజకుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎంను కలిసిన ప్రభుత్వ విప్ విజయ రమణా రావు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సిఎంను కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్కార జన్మదిన వేడుకలు

అంతర్గాం, ప్రభాత వార్త :



రామగుండం పట్టణంలోని తబితా అనాథ ఆశ్రమంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు, ప్రోటోకాల్ చైర్మన్ హర్కార వేణు గోపాల్ రావు జన్మదిన వేడుకలు 27 వ డివిజన్ కార్పొరేటర్ ఆయేషా వాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ ఆయేషా వాజీద్ ఖాన్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హర్కార వేణు గోపాల్ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు శతాధికాలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, హర్కార అభిమానులు, మధుసూదన్ రెడ్డి, ఎండీ వసీమ్ అలీ, అస్లాం పాషా, ఇమ్రాన్, ధరావత్ నరేష్, అజీమ్ పాషా, వీరేందర్ నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాపూర్ గ్రామంలో అగ్నిప్రమాదం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఎద్దులాపూర్ లో బుధవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామ శివారులోని ఊరకుంటలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించ చడంతో మంటలు చెలరేగాయి మంచినీటి సరఫరా చేసే బోరు కు సంబంధించిన స్టార్టర్ బాక్స్ వైర్లు మరికొంతమంది రైతుల పైపులు తాటి చెట్లు వరి కొయ్య కాలు మంటల్లో పూర్తిగా దగ్ధమైపోయాయి. సర్పంచ్ మామిడి లత అశోక్ ఉపసర్పంచ్ నూనె హరీష్ మరి కొంతమంది రైతులు తాళ్లపల్లి మొగిలి నూనె రాజయ్య తో పాటు పలువురు రైతులు గ్రామస్తులు అప్రమత్తమై మంటలను చల్లార్పడంతో భారీ ప్రమాదం తప్పింది.

మెట్‌పల్లి వార్త

# నాటు కోళ్ల పెంపకంలో అధిక లాభాలు..

## ఆకర్షితులవుతున్న యువత



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నాటు కోళ్ల పెంపకం యువతకు లాభదాయకమైన స్వయం ఉపాధి మార్గంగా మారుతోంది. తక్కువ పెట్టుబడితో ప్రారంభించగలిగే ఈ వ్యాపారం ప్రస్తుతం మంచి ఆదాయాన్ని అందిస్తుండటంతో పలువురు యువకులు నాటు కోళ్ల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో నాటు కోడి మాంసం, గుడ్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఆరోగ్యకరమైన ఆహారంగా ప్రజలు నాటు కోడి మాంసాన్ని ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడంతో వాటి ధరలు కూడా అధికంగా ఉన్నాయి. దీంతో రైతులు, నిరుద్యోగ యువత నాటు కోళ్ల పెంపకాన్ని ఉపాధి వనరుగా ఎంచుకుంటున్నారు. నాటు కోళ్ల వ్యాధులను తట్టుకునే సామర్థ్యం ఎక్కువగా కలిగి ఉండటంతో నిర్వహణ ఖర్చులు కూడా తక్కువగా ఉంటాయి. ఇంటి పరిసరాల్లోనే పెంచుకునే అవకాశం ఉండటంతో చిన్న స్థాయిలో ప్రారంభించి క్రమంగా విస్తరించవచ్చు. ప్రభుత్వం కూడా పలు పథకాల ద్వారా కోళ్ల పెంపకానికి ప్రోత్సాహం అందిస్తోంది. వ్యవసాయానికి అనుబంధ రంగంగా నాటు కోళ్ల పెంపకం రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూరుస్తోంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ కాలంలోనే మంచి లాభాలు పొందవచ్చని పశుసంవర్ధక శాఖ అధికారులు సూచిస్తున్నారు. నిరుద్యోగ సమస్యకు ప్రత్యామ్నాయంగా, గ్రామీణ యువత ఆర్థికంగా ఎదగడానికి నాటు కోళ్ల పెంపకం మంచి అవకాశంగా నిలుస్తోందని స్థానిక రైతులు అభిప్రాయపడుతున్నారు. దీంతో గ్రామాల్లో నాటు కోళ్ల ఫారాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

### కట్ట ఆంజనేయులు గౌడ్
### నాటు కోళ్ల పెంపకం దారుడు



కోళ్ల పెంపకంలో అధిక లాభాలు వస్తుండడంతో గత ఐదు సంవత్సరాలుగా నాటు కోళ్ల పెంపకం నిర్వహిస్తున్నాను. గతంలో బాయిలర్ కోళ్ల పెంపకం చేసి, నష్టాలు చవి చూసామని, దీంతో నాటు కోళ్ల పెంపకం వైపు మొగ్గుచూపి లాభాలు పొందుతున్నాము. నాటు కోళ్ల పెంపకం తో పాటు చిన్న కోడిపిల్లలు తీసుకువచ్చి వాటిని నెల రోజులు పెంచి పెద్ద చేసి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలకు నాటు కోళ్లు పెంచేవారికి సరఫరా చేసి అధిక లాభాలు ఉండవచ్చు.

# కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు

**ప్రిన్సిపల్ డాక్టర్ కే.వేంకయ్య.**



**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :** కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పేర్కొన్నారు. అక్క అన్న మెంటర్షిప్ ప్రోగ్రాం లో భాగంగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున కృత్రిమ మేధస్సు డిజిటల్ లెర్నింగ్ అంశంపై అవగాహన కార్యక్రమం ప్రారంభ మయ్యింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ.. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్ ఎస్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం అమ్మ అక్క మెంటార్షిప్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ మెంటర్స్ టీ.దేవన్న, బి.రాజేందర్, ఏ.మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# పొలం తొవ్వ పంచాయతీ..

## ప్రధానమంత్రికి ఫిర్యాదు చేసిన బాధితురాలు.

**రెవెన్యూ అధికారి దేవరావు విచారణ.**



**మల్లాపూర్,ప్రభాతవార్త:** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఏనుగు లక్ష్మి అనే వార్డు సభ్యురాలు కు మల్లాపూర్ మండల కేంద్రంలోని దామరాజ్ పల్లి వెళ్లే దారిలో పొలం ఉండగా..గత ముప్పై సంవత్సరాల నుండి పొలం సాగు చేసుకుంటుండగా ఇటీవల మూడు సంవత్సరాల నుండి ఆమె పొలం పక్కన ఉన్న వ్యక్తులు నీ పొలంలకు దారి లేదు నువ్వు ఇలా నడవరాదు అని ఇబ్బంది పెట్టగా ఆమె గత మూడు సంవత్సరాల నుండి జాతీయ మహిళా కమిషన్,జాతీయ మానవ హక్కుల సంఘం,జిల్లా కలెక్టర్,మెట్పల్లి ఆర్డీవో, మల్లాపూర్ తహసీల్దార్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినా న్యాయం జరగకపోగా విసిగి వేసారి,సమస్య తీరకపోవడంతో నేరుగా భారతదేశ ప్రధానమంత్రి మోడీ కి మార్చి 30వ తేది నాడు పిర్యాదు చేయడం జరిగింది.అట్టి పిర్యాదు ఉత్తరంపై అధికారుల ఆదేశాలతో మే 23 నాడు శనివారం రోజున మెట్పల్లి సిఐ సురేష్ బాబు మల్లాపూర్ పోలీసులు కలిసి సంఘటన స్థలంలో పొలం వెళ్లే దారి ఇతనికి ఉందా లేదా అని అక్కడ పక్కన ఉన్న రైతులను విచారణ చేశారు.తిరిగి బుధవారం రెవెన్యూ అధికారి దేవరావు సంబంధిత పొలం వద్దకు వచ్చి విచారణ జరిపారు.కానీ ఇప్పటికి అయినా ఏనుగు లక్ష్మి అనే రైతుకు ప్రధానమంత్రి కి లేఖ ద్వారా అయినా న్యాయం జరుగుతుందా అని పలువురు రైతులు చర్చించుకుంటున్నారు.

# యూరియా బుకింగ్ పై అవగాహన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని కోనరావుపేట గ్రామంలో సర్పంచ్ మారు గంగారెడ్డి అధ్యక్షతన రైతు సోదరులకు ఏఈఓ సంధ్యారాణి యూరియా బుకింగ్ పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ మారు గంగారెడ్డి ఏఈఓ ను శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కని పరంధాములు,పంచాయతీ కార్యదర్శి రాణా ప్రతాప్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలు,బాలింతలు అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాటిమీది తండా గ్రామంలో సూపర్వైజర్ హేమలత చిన్నారుల మెదడు అభివృద్ధి మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి బుధవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలు,మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ హపావత్ రాజు,ఉప సర్పంచ్ జి.రమేష్,పంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్,అంగన్వాడి టీచర్ ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ.

మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ సంగెం దేవారం చేతులు మీదుగా బుదవారం వివిధ గ్రూపుల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు వేల రూపాయల విలువ చేసే పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, వీటిని సరియైన రీతిలో వినియోగించు కొని ఉన్నత ఫలితాలు తీసుకురావాలని, అదేవిధంగా త్వరలోనే ప్రతి విద్యార్థికి ఉచిత బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనము కూడా ప్రభుత్వం అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు సిహెచ్ శ్రీనివాస్, కట్ట జగపతి, నరసయ్య ,కిరణ్ కుమార్, జాకీర్ మహేశ్వరి,ప్రతిభ, స్వర్ణలత,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ లేదని, అందుకోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఆ కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో సిబ్బంది వినతి పత్రంను అంద జేశారు. కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం లేదని, దాంతో కళాశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగు తున్నాయని, వాటిని నివారించ టానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అధ్వర్యంలో సిబ్బంది వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో....హత్య కేసులో సంచలన తీర్పు..

.నిందితుడుకి పొక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష.....హత్య కేసులో జీవిత ఖైదు...పోలీసుప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు వరుస శిక్షలు.

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



చందుర్తి,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో నమోదైన రెండు కేసుల్లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుతో పాటు,అదే బాలిక హత్య కేసులో నిందితుడికి పోక్సో కేసులో 20 సంవత్సరాలు, హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బండపల్లి నవీన్ అనే వ్యక్తి చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికా వేధింపులకి గురి చేసిన విషయంలో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడినీ రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జీషీట్ ఫైల్ చేసారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన అదే మైనర్ బాలిక హత్య కేసులో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బండపల్లి నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు తీర్పు...కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో చందుర్తి,వేములవాడ కోర్టు కానిస్టేబుల్స్ లతీఫ్, మహేందర్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బండపల్లి నవీన్ కి పోక్సో కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 7000 జరిమాన , హత్య కేసులో జీవిత ఖైదు రూ.5000 జరిమానా విధించారు. సమాజంలో నేరం చెసిన వారు ఎవరు కుడా శిక్షల నుండి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని,పోలీసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యూహాత్మకంగా న్యాయ నిరూపణ,న్యాయ విచారణ జరిపి శిక్షలు పడేల చెస్తారని ఎస్పీ సూచించారు. ఈకేసులలో పకడ్బందీగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన పోక్సో కేసులో అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ,ప్రస్తుత డిఎస్పీ శ్రీనివాసులు,ఎస్.ఐ రమేష్,హత్య కేసులో అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటర్నిగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్స్ మహేందర్, లతీఫ్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందించారు. మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందని ఎస్పీ వివరించారు.

# సిరిసిల్ల వార్త

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:సిరిసిల్ల పట్టణం లోని గీత నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉచిత పాఠ్యపుస్తకాలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ విద్యార్థులకు అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 120 మంది చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. జ్ఞానంతో పాటు క్రీడారంగం వంటి వివిధ కళలో కూడా రాణించాలని సూచించారు.

## చినలింగాపూర్‌లో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

. తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో లావణ్య-ఆంజనేయులు దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలలు నెరవేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపించిన కానుకను సర్పంచ్ శ్యాగ విజయ, దేవేందర్ లబ్ధిదారులకు అందజేశారు. తమకు సొంత ఇంటి కల నెరవేరినందుకు లబ్దిదారులు సీఎం రేవంత్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బైరవేణి రాము,మిరల శ్రీనివాస్ యాదవ్,గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, మునిగేల రాజు,పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కూచిపూడి లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న మహన్య

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో ఈనెల 13న జరిగిన రాష్ట్రస్థాయి నువ్వా నేనా డ్యాన్స్ పోటీలలో జిల్లా నృత్యకారిణి మహన్య కూచిపూడి , ఫోక్ డాన్స్ రెండింటిలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం తోపాటు ఇతర రాష్ట్రాల నృత్యకారులు దాదాపుగా 800 మంది పాల్గొన్నారు. ఈ పోటీలకు సినిమా కొరియోగ్రాఫర్, తెలంగాణ స్పోర్ట్స్ అండ్ డ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, స్వరూప జడ్జిలు గా వ్యవహరించారు. ఈ పోటీలలో చిన్నారి అద్భుత నృత్య ప్రదర్శన చేసిందని నాట్య గురువు లిటిల్ డాన్స్ కల్చరల్ అకాడమీ ధర్మేందర్ తెలిపారు. జిల్లా కీర్తిని చాటిన మహన్య ను జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అభినందించారు

## ఎరువుల దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ..

యూరియా యాప్ అమ్మకాలపై అవగాహన..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండలంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరో రెండు రోజుల్లో యూరియా యాప్ ద్వారా ఎరువుల అమ్మకాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి దుకాణంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రైతులకు యాప్ వినియోగంపై ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 18001237157 ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే ఎరువుల విక్రయాలకు సంబంధించిన సూచనలు, నిబంధనల ఫ్లెక్సీలను ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలని దుకాణ యాజమాన్యాలకు సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,మండల వ్యవసాయ అధికారి కె. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పానీపూరి తో అస్వస్థతకు గురైన చిన్నారులను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు.



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్‌లో పానీపూరి తిని అస్వస్థతకు గురైన సుమారు మంది చిన్నారులను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న పరామర్శించారు.నిన్న సాయంత్రం నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి చిన్నారుల యోగక్షేమాలను తెలుసుకున్నారని తెలిపారు. చిన్నారులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, మెరుగైన చికిత్స అందించాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కల్వకుంట్ల రోజా నాగేశ్వరరావు,మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయి,తాటిపాముల లచ్చన్న, కొక్కుల మహేష్, శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పానీపూరితో చిన్నారులకు అస్వస్థత.

.కెసిఆర్ నగర్లో ఫుడ్ పాయిజన్..సుమారు 20 మంది పిల్లలకు అస్వస్థత..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్ కాలనీలో ఫుడ్ పాయిజన్ అనుమానిత ఘటన కలకలం రేపింది. పానీపూరి తిన్న అనంతరం సుమారు 20 మంది చిన్నారులు కడుపునొప్పి,వాంతులు,విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు.బాధిత చిన్నారులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. జ్వరంతో ఓ చిన్నారికి ఫిట్స్ వచ్చినట్లు సమాచారం. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పరిశీలిస్తున్నారు. అస్వస్థతకు పానీపూరి కారణమా లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే అంశంపై అధికారులు విచారణ చేపట్టారు.ఈ ఘటనతో తల్లిదండ్రులు,కాలనీ వాసులు ఆందోళనకు గురయ్యారు.

# జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**ఎరువుల గోదాంలు మరియు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు. జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా



గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం మరియు తదితరులు ఉన్నారు.

## వృద్దుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి

**సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**

రాష్ట్రములో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడినా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో వయోధికుల వేధింపుల నివారణ పక్షోత్స వాల సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రంలో వృద్ధుల ఆత్మ హత్యలు, పిల్లల వేధింపులు అభద్రత నివారణ అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. కొడుకులు, కూతుర్లు పోషించక పోవడం, ఆస్తులు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, ఇంట్లోంచి వెళ్ళ గొట్టడం, కొడుకుల, కోడళ్ళు వేధింపులకు, హింసలకు గురి చేస్తే తమను ఆశ్రయించాలని సూచించారు. వేధింపుల సంఘటలు జరిగినప్పుడు తమను ఆశ్రయిస్తున్న వృద్ధుల పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఎం డి. యాకూబ్, పబ్బా శివనందం, వొజ్జల బుచ్చి రెడ్డి, వివిధ యువజన, మహిళా సంఘాల జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భోగ శ్రావణి వ్యాఖ్యలపై సర్పంచ్ ఎలమట్ల హరీష్ తీవ్ర ఆగ్రహం

**బీర్ పూర్ ప్రభాత వార్త**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌పై బీజేపీ నాయకురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి చేసిన విమర్శలను బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ తీవ్రంగా ఖండించారు. శ్రావణి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు విడ్డూరంగా ఉన్నాయని, సభా మర్యాదలు, మున్సిపల్ అభివృద్ధి గురించి ఆమె మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాట్లాడే ముందు, గతంలో ఆమె పదవిలో ఉన్నప్పుడు జరిగిన ప్రజాధనం దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో భోగ శ్రావణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో జగిత్యాల పట్టణంలో లక్షల రూపాయల ప్రజాధనంతో "ఖర్జూర చెట్లు" నాటుతామని చెప్పి, నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన "ఈత చెట్లు" నాటించారని సర్పంచ్ ఆరోపించారు. ఆ చెట్ల కొనుగోలు వెనుక జరిగిన నిధుల వ్యయంపై జగిత్యాల ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నేడు ప్రజాదరణ కలిగిన ఎమ్మెల్యే స్థాయి గురించి మాట్లాడటం సరికాదన్నారు. కేంద్ర నిధులంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ నాయకులు, వారి ఎంపీ ధర్మపురి అరవింద్ గత ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి బీర్పూర్ మండలానికి ఎన్నిసార్లు వచ్చారో, ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని హరీష్ ప్రశ్నించారు. బీర్పూర్ గ్రామానికి ఎంపీ కోటా నుండి తెచ్చిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి ఓట్లు వేశాక, గెలిచాక ముఖం చాటేయడం ఎంపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ ప్రగతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. కేవలం రాజకీయ ఉనికి కోసం, పత్రికల హెడ్‌లైన్స్ కోసమే బీజేపీ నాయకులు ఇలాంటి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వీలైతే కేంద్రం నుండి జగిత్యాల అభివృద్ధికి నిధులు తీసుకురావాలని, అలా కాకుండా నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే బీర్పూర్ మండల ప్రజల తరపున సహించేది లేదని సర్పంచ్ ఎలమట్ల హరీష్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. గ్రామానికి చెందిన బందేల లావణ్యరమేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, వారికి సాంప్రదాయబద్ధంగా చీర సారెను కానుకగా అందజేసి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ మదేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు,



అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట, నాయకులు సదాశివ రావు, ప్రకాష్, అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ శంకర్, లక్ష్మి రాజు, వెంకటి, శ్రీనివాస్, గంగాధర్లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన గోగూరి నాగభూషన్ రెడ్డికి తిప్పయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు బొక్కెన కిషన్, వార్డు సభ్యులు, రెడ్డి సంఘం అధ్యక్షుడు నరెడ్ల గౌతమ్ రెడ్డి, హన్మండ్లు, బొక్కెన అరుణ్ కుమార్, బొక్కెన నర్సయ్య, గట్ల మల్లారెడ్డి, గల్ఫ్ కార్మికుడు ఆకునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## కొడిమ్యాల ఎస్ఐగా నరేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఏ. నరేష్ కుమార్ బుధవారం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నరేష్ కుమార్ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జగిత్యాల చిన్నారి శ్వేష్ట రెడ్డి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**




జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన శ్వేష్ట రెడ్డి అనే చిన్నారి అసాధారణ జ్ఞాపకశక్తితో జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును లిఖించుకుంది. కేవలం 2 సంవత్సరాల 11 నెలల 22 రోజుల వయస్సు గల ఈ బాలిక, భారతదేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల రాజధానుల పేర్లను కేవలం ఒక్క నిమిషంలోనే అత్యంత వేగంగా అప్పగించి ఈ రికార్డును సొంతం చేసుకుంది. "ఫాస్టెస్ట్ టాడ్లర్ టు రీకాల్ క్యాపిటల్స్ ఆఫ్ ఆల్ ఇండియన్ స్టేట్స్ అండ్ యూనియన్ టెరిటరీస్" విభాగంలో ఈమె చూపిన ప్రతిభకు గాను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అచీవర్ సర్టిఫికెట్, మెడల్‌ను అందజేసింది. 2023 జూన్ 17న హైదరాబాద్‌లో జన్మించిన శ్వేష్ట రెడ్డి, జగిత్యాలకు చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ పద్మలత దంపతుల మనవరాలు. జూన్ 8న అధికారికంగా ధృవీకరించబడిన ఈ రికార్డుకు సంబంధించిన ధృవపత్రాలను రెండు రోజుల క్రితం చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్న వయసులోనే అసాధారణ మేధస్సును ప్రదర్శించిన శ్వేష్ట రెడ్డి ప్రతిభ జిల్లాకే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిందని పలువురు కొనియాడారు. చిన్నారి తల్లిదండ్రులు వేధస్విని పవన్ తమ కుమార్తె సాధించిన విజయపై హర్షం వ్యక్తం చేస్తూ, శ్వేష్టకు చిన్నప్పటి నుంచే మ్యాప్స్, భౌగోళికాంశాల పట్ల ప్రత్యేక ఆసక్తి ఉండేదని, ఆటపాటలతో ప్రారంభమైన సాధన నేడు జాతీయ స్థాయి గుర్తింపునకు కారణమైందని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, తమ మనవరాలి అసాధారణ ప్రతిభకు ఉపాధ్యాయులు, బంధుమిత్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు అమ్మమ్మ, తాతయ్యలు ముసిపట్ల లక్ష్మినారాయణ పద్మలతలు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించిన చిన్నారి శ్వేష్ట రెడ్డిని జిల్లాలోని పలువురు ప్రముఖులు, స్థానికులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

**సారంగాపూర్ ప్రభాతవార్త** :సారంగాపూర్ మండల లచ్చక్క పెట్ గ్రామంలో లెక్కల శంకర్ భాగ్య లక్ష్మి ల రేచపల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల నర్సయ్య లత ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలీం, కోల శ్రీనివాస్ శేఖర్ గౌడ్ శంకర్ రెడ్డి దామోదర్ రెడ్డి శ్రీదర్ తోట మల్లయ్య నగునూరు సర్పంచ్ శంకర్ రెడ్డి ,జంగిలి మహేష్ ,జలంధర్ వార్డు మెంబర్ ఫోరమ్ అధ్యక్షులు నాంపల్లి ,చిట్ల రమేష్, ప్రణయ్ ,మండలం సోషల్ మీడియా రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఖాదర్ గూడెం లో వైభవంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..**

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో జీవించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర డాక్టర్ సెల్ అడ్వైజర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్, కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామ దేవతలను వేడుకున్నారు. బుధవారం మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బొడ్రాయి ప్రతి ష్ఠాపన తెలంగాణ ఆచారమని, తెలంగాణ



సంస్కృతిలో బొడ్రాయికి ప్రత్యేక స్థానం ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ఖాదర్ గూడెం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఆర్థిక సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నేతలు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షుడు, వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఖాదరగూడెం గ్రామ సర్పంచ్ కనవేణి అక్షయ శ్రీనివాస్, ఉప సర్పంచు శ్రీలతరాజేశ్, మాజీ సర్పంచ్ సంటి చంద్రయ్య, పార్టీ నాయకులు కొండ్ర సురేశ్,కనకం కుమార్, జిల్లెల చంద్రయ్య, ఆకునూరు మల్లయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన బీసీలకు వరం**

**ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు,**

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, జిల్లా కన్వీనర్ ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఓబీసీ



మోర్చా ప్రబారి మియాపూర్ లక్ష్మాచారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన పురస్కరించుకొని జనకల్యాణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మూర్చ రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, ఓ బి సి మోర్చా జిల్లా కన్వీనర్ ఆకుల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడేబీజేపీ బలపడుతుందన్నారు. అనంతరం బిజెపి నేతలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు గోరిశెట్టి రమేష్, అంబటి స్వామి, వెంగల ప్రవీణ్ , నెట్టు అంజయ్య, బిజెపి నాయకులు దూలం కిరణ్, టంగుడు రాజ్ కుమార్, విష్ణువర్ధన్, నందగిరి బలరాం, పుట్టాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ట్రాక్టర్ సంఘం అధ్యక్షునిగా.....శ్రీనివాస్ .

<u>వీణవంక , ప్రభాత వార్త:</u>

వీణవంక మండలము కొండపాక గ్రామ ట్రాక్టర్ల సంఘం అధ్యక్షునిగా అదే గ్రామానికి చెందిన నల్లగాసే శ్రీనివాస్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యూనియన్ సభ్యులు తెలిపారు. ట్రాక్టర్ యజమానులు గ్రామ పొలిమేర్లలోని పోచమ్మ గుడిలో పోచమ్మకు ట్రాక్టర్ సంఘం నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం యూనియన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షునిగా కొలుగూరి నర్సయ్య,కోశాధికారిగా రామగుండం రాజకుమార్ సభ్యులుగా మేడుదుల రాజు, కొలుగూరి ఎల్లయ్య లను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు



శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని వివరించారు. తనన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న ట్రాక్టర్ యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ ఆర్టీసీ..

**మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త :</u>

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ)దేశంలోని ప్రజా రవాణా సంస్థల్లో నంబర్ వన్ స్థానంలో నిలిచిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ



కాలనీ లోని వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల స్టేజ్ నుండి కరీంనగర్ వరకు మంత్రులు ఆర్టీసీ బస్సులో ప్రయానించి ప్రయాణికులతో మాట్లాడి, బస్సులో కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలల సమయాలకు అనుగుణంగా అదనపు బస్సులు నడుపుతున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణాలు ఘనణీయంగా పెరిగిన దృశ్య ప్రయాణికుల రద్దికి అనుగుణంగా kotta బస్సులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, ఆర్టీసీకి మహిళలను ప్రదాన భాగస్వాములుగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

# రేణికుంట హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త :</u>

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్, ఐఏఎస్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన



పథకం అమలు విధానం, ఆహార నాణ్యత, వంటశాల పరిశుభ్రత, ఆహార నిల్వ గది (స్టోర్ రూమ్) నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అసిస్టెంట్ కలెక్టర్ భోజనం నాణ్యత, పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై విద్యార్థులను అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం పరిశుభ్రత, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే మిడ్ డే మీల్స్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కనపర్తి చంద్రశేఖర్, మరియు తమ్మన్నవేణి శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

మండలంలోని శంషాబాద్ గ్రామానికి చెందిన బండి పద్మ ఉపాధి హామీ కూలి ఎండ దెబ్బతో మృతి చెందింది. మంగళవారం గ్రామ సర్పంచ్ మెరుగు కళావతి సంపత్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు దహన సంస్కారాలకురూ. 3016 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా మేముంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు






# 20న జాతీయ లోక్ ఆదాలత్

<u>కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:</u>

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల అనుసారం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కోర్టులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ల ను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి న్యాయమూర్తి రాణి ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ఈ లోకాదాలత్ లలో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంక్,ఇన్సూరెన్స్ కంపెనీల తో పాటు ఫ్యామిలీ కేసులను కూడా ఇరువర్గాల సమ్మతితో పరిష్కరించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కక్షి దారులు ఈ లోకదాలత్ లను వినియోగి ంచుకోవాలని తెలిపారు. ఈ లోకాదాలత్ లలో కేసులు పరిష్కరించు కోవాలను కునేవారు సంబంధిత పోలీసులను, న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చనీ పేర్కొన్నారు.

# ఇంటర్ లో ప్రవేశానికి ...అధ్యాపకుల ఇంటింటా ప్రచారం....ప్రిన్సిపాల్.

<u>వీణవంక, ప్రభాత వార్త :</u>

వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో 2006..07 విద్యా సంవత్సరానికి ఇంటర్ లో ప్రవేశాలకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కె .రాజిరెడ్డి ఆధ్వర్యములో అధ్యాపక బృందం మండలంలోని రెడ్డిపల్లి,శ్రీరాములపేట,వీణవంక గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా కళాశాల బోధన అవసరాలు,అధ్యాపకుల అనుభవాలను సైతం విద్యార్థుల తో వారి తల్లిదండ్రులకు వివరించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో నేడు అక్రమ ఇసుక వేలం పాట...

<u>జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;</u>

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ సమీపంలో ఇసుకను అక్రమంగా నిలువ చేసిన 120 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపులను స్వాధీనం చేసుకొని నేడు గురువారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి తహసీల్దార్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు గురువారం మధ్యాహ్నం 1:00 గంటల వరకు రూ 50 వేలు ధరావత్ సొమ్ము చెల్లించాలని తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వారు పూర్తి సొమ్ము నగదు రూపంలో చెల్లించాలని తెలిపారు. లేనియెడల ధరావత్ సొమ్ము చెల్లించబడదని అన్నారు. వేలం పాటలో పాల్గొని వేలం దక్కని వారి ధరావత్ సొమ్మును వేలం అనంతరం తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల సారమ్మ బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. మరణ వార్త అందుకొన్న సమాజ సేవ పరమావధిగా భావించే అదే గ్రామ సర్పంచ్ పోతుల నరసయ్య మృతి రాలి ఇంటికి చేరుకొని, మృతికి గల కారణాలు తెలుసుకొని, ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు. అనంతరం దహన సంస్కారాల కోసం రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు.

# ఈ నెల 20న జాతీయ లోక్ అదాలత్.

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

ఈ నెల 20న హుజురాబాద్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ,దీన్ని కక్ష దారులంతా సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి బుధవార తెలిపారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబానికి అండగా నిలిచిన కుల బంధువులు

### రూ.14 వేల ఆర్థిక సాయం అందజేత

ప్రభాత వార్త.కమలాపూర్:

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద పద్మశాలి కుటుంబానికి కుల బంధువులు ఆపన్నహస్తం అందించారు. మండలానికి చెందిన ఐల రాజేశం ఇటీవల వడదెబ్బకు గురై అకాల మరణం చెందాడు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక



ఇబ్బందుల్లో పడింది. ఇప్పటికే పేదరికంతో ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి ఈ విషాదం మరింత కష్టాలను తెచ్చిపెట్టింది.ఈ విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం నేతలు వెంటనే స్పందించారు. కుల బంధువుల సహకారంతో సేకరించిన రూ.14 వేల నగదును బుధవారం మృతుడి భార్యకు అందజేశారు. కష్టకాలంలో అండగా నిలబడి భరోసా ఇవ్వడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నేతలు మాట్లాడుతూ, నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సమాజంలో ఒంటరితనం అనుభవించకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొప్ప శివశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యం రాజగోపాల్, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్, భద్రకాళి దేవాలయ ధర్మకర్త బింగి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు వెంగళ బాలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్....

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తొలివిడతలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో పారదర్శకత పాటించామని, రెండవ విడతలో కూడా ఇదే విధానాన్ని కొనసాగించి అర్హులైన లబ్ధిదారుల అందరికి ఇళ్లు అందజేస్తామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. బుధవారం ఇల్లందకుంట మండల పరిధిలోని సిరిసేడు, సీతంపేట, జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెం 8వ వార్డు, వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సిరిసేడు గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. గృహ ప్రవేశాలకు లబ్ధిదారులు పిలవడం సంతోషంగా ఉందని, వారి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేరవేరుస్తుందని, గృహ ప్రవేశాలకు వెళ్ళే సమయంలో లబ్ధిదారుల కళ్లలో ఆనందం వెలకట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.





## జమ్మికుంట మండల ఫోటో స్టూడియోల బంద్ విజయవంతం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని ఫోటో స్టూడియోల యజమానులు చేపట్టిన బంద్ విజయవంతమైందని, బంద్ ను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ఐకమత్యాన్ని, సహాయ సహకారాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం మార్కెట్‌లో ముడిసరుకుల ధరలు, ప్రింటింగ్ ఖర్చులు మరియు స్టూడియో సంబంధిత వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ భారాన్ని దృష్టిలో ఉంచుకుని, తప్పనిసరి పరిస్థితుల్లో ఫోటో స్టూడియోల సేవల ధరలను స్వల్పంగా సవరించడం జరిగింది. ఈ నూతన ధరలు రేపటి నుండి మండలంలోని అన్ని స్టూడియోలలో అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, జమ్మికుంట మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా, ఉపాధ్యక్షులు యండి. అజార్, ప్రధాన కార్యదర్శి దొడ్డె ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పొనగంటి విజయ్రాజులతో పాటు ఫోటోగ్రాఫర్లు రత్నకుమార్, రాంబాబు , రవి, సునీల్ , ఉపేందర్, తోట రాజేందర్, గౌతం, నాని, శ్రీను, ప్రవీణ్, అంబాల హరీష్, సురోజు శ్రీనాథ్, మడుపు సంతోష్, జానీ, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల ఇందుశ్రీ గార్డెన్ లో బుధవారం రోజున జరిగిన సాయికృష్ణ  కూతురు మొదటి పుట్టినరోజు వేడుకకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు పొనగంటి రాము,పోల్నేని అజయ్ రావు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి మధు,పొనగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలో జరుగుతున్న ఆర్ఓఆర్ పనుల ప్రగతిని జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం ఎంత వరకు వచ్చిందో ఆయన తహశీల్దార్ నరేందర్ ను  అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.







### ప్రజా అవసరాల కోసం....

### తక్కువ ధరకే ముంగిట్లో ఇసుక.......ప్రణవ్.

వీణవంక, ప్రభాత వార్త:

ప్రజావసరాల కోసం తక్కువదరకే ఇంటి ముందు ఆన్లైన్ ద్వారా ఇసుక చేరుతుందని హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు.బుధవారం వీణవంక మండలము లో నీ కోర్కల్ గ్రామములో



మైనింగ్ అధికారులు ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేసేందుకు ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరై గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్,ట్రాక్టర్ల యజమానులతో కలిసి ప్రారంభించారు. హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఇసుక అవసరాల ఇబ్బందులు లేకుండా వారి సౌలభ్యం కోసం మరిన్ని రీచ్ లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ రీచ్ ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు గ్రామాల్లో ట్రాక్టర్ల యజమానులు ,డ్రైవర్లకు ఉపాధి దొరికిందన్నారు.వీటిని నియోజక వర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.దీనికి ముందు అదే గ్రామములోని మానేరు సమీపాన గల నరసింహ స్వామి ఆలయంలో నీ స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అమృత ఐలయ్య,ట్రాక్టర్ల అసోసియేషన్ నాయకులు తిరుపతి,రాజకుమార్, మర్రికుమార్ మండల కాంగ్రెస్ నేతలు రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి,రాజేష్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీకి (ఎస్టీపీ) మురుగు నీటి శుద్ధీకరణ మంజూరు...

**మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్.**

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో మున్సిపల్ లో పెరుగుతున్న జనాభా,వాటి నుండి నిత్యం మురుగునీరు వెలువడుతున్న నేపథ్యంలో నీటిని శుద్ధి చేసి పర్యావరణాన్ని కాపాడేందుకు మురుగునీటిని శుద్ధీకరణ చేసే కర్మాగారాన్ని (ఎస్టీపీలను) హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని దానికి సంబంధించి జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుకు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు 45 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు, మురుగు నీరు శుద్ధిచేసే కర్మాగారాలు హుజురాబాద్ లో 2, జమ్మికుంట మున్సిపల్ కు ఒకటి కేటాయించదని, దానికోసం అధికారులతో ఇక్కడున్న పరిస్థితులను ముఖ్యమంత్రి, అధికారుల దృష్టికి ప్రణవ్ తీసుకెళ్లగా మంజూరు చేసినట్టు తెలిపారు. మున్సిపల్ లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా తీరుస్తామనీ, ఈ కర్మాగారాన్ని మున్సిపాలిటీలకు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జమ్మికుంట, హుజూరాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



# సామూహిక అక్షరాభ్యాసంతో విద్యా వెలుగు

లక్ష్మీ    మ్రాపూర్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ
విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలి
కార్పొరేటర్ స్వరూప సతీష్



గోదావరిఖని, ప్రభాతవార్త: చిన్నారుల విద్యాభ్యాసానికి తొలి అడుగుగా భావించే అక్షరాభ్యాస కార్యక్రమం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని లక్ష్మీ    మ్రాపూర్ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఎంపీయూపీఎస్)లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విజ్ఞానం, సృజనాత్మకత, క్రీడా నైపుణ్యాలు పెంపొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యాదేవత శ్రీ సరస్వతి ఆశీస్సులతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించిన చిన్నారులు అక్షరాభ్యాసంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాభ్యాసానికి పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు

# భూసెటిల్మెంట్లు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఈర్ల సురేందర్ పై చర్యలు తీసుకోవాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ మరోపక్క భూసెటిల్మెంట్స్ చేస్తున్నాడని ఈర్ల సురేందర్ పై వచ్చిన ఆరోపణలపై జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పట్టణానికి చెందిన కుక్క శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. రంగంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 66/బీ భూమి వివాదానికి సంబంధించి బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై ఈర్ల సురేందర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలు విరిగిందని చెప్పి, మీడియా సాక్షి      గా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కేసీఆర్ ను ప్రాధేయపడి, ఇప్పుడు అధికారం పోగానే వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. సురేందర్ ప్రభుత్వ ఉద్యోగిగా కమాన్ పూర్ మార్కెట్ లో విధులు నిర్వహించాల్సి ఉండగా, విధులకు హాజరు కాకుండా ఇతర కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. ప్రజల పన్నులతో జీతం పొందుతూ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నియమావళిని ఉల్లంఘిస్తూ డబ్బు, మద్యం పంపిణీ చేశారని, గతంలో ఎంపీటీసీగా పనిచేసిన కాలంలో 25, 26 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పలువురి నుంచి డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# బైపాస్ రోడ్డు భూబాధితుల ఆందోళన

తమకు న్యాయం చేయాలని అప్పన్నపేట రైతుల డిమాండ్



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి నుంచి అప్పన్నపేట వరకు నిర్మించనున్న బైపాస్ రోడ్డు కారణంగా తమ భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, తమకు తగిన న్యాయం చేయాలని అప్పన్నపేట గ్రామ రైతులు డిమాండ్ చేశారు. బుధవారం అప్పన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులైన రైతులు మాట్లాడుతూ తమను కనీసం సంప్రదించకుండా ఏకపక్షంగా రోడ్డు నిర్మాణ పనులు ఎలా చేపడుతున్నారని అధికారులను ఆవేదనతో ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ ప్రక్రియ ఇంకా పూర్తిగా ముగియకముందే పొలాల్లో హద్దురాళ్లు పాతే పనులు ఏ విధంగా నిర్వహిస్తారని నిలదీశారు. అధికారుల తీరు వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే ఈ సమస్యపై జోక్యం చేసుకుని బాధిత రైతులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు, భూబాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

సీఐ రంజిత్ రావు



కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త: శాంతిభద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు అన్నారు మండలంలోని గంగారం గ్రామంలో బుధవారం స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణ,అక్రమ రవాణా నిరోధం,నేరాల నియంత్రణ,సీసీ కెమెరాలు ఆవశ్యకత, సైబర్ క్రైమ్, సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తంగా చేసిందుకే గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ అని సీఐ రంజిత్ రావు, ఎస్ ఐ వెంకటేష్ తెలిపారు. ఇందిరమ్మ కాలనిలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్ఐ వెంకటేష్, 20 మందిపోలీస్ సిబ్బందితోకలిసి గ్రామం లో కార్డన్ సెర్చ్ లో భాగంగా ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీ నిర్వహించి, శాంతి భద్రతల పరిరక్షణకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే, ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ రంజిత్ రావు సూచించారు. సరియైన పత్రాలు లేని 40 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు, అలాగే వాహనాలు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. 20 గుడుంబా ప్యాకెట్లను పట్టుకున్నట్లు వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు ఉపసర్పంచ్ మీడియా అశోక్ గ్రామపంచాయతీ పాలకవర్గం పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, , తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి రూరల్ నూతన ఎస్ఐగా మధుసూదన్ బాధ్యతల స్వీకరణ



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా మధుసూదన్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన బి.మల్లేష్ జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో రామగుండం వీఆర్‌లో పనిచేస్తున్న మధుసూదన్ పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. బుధవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ బాధ్యతలు చేపట్టగా, పోలీస్ స్టేషన్ కు చెందిన రైటర్లు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తానని, నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా నూతన ఎస్ ఐ మధుసూదన్ స్పష్టం చేశారు.

పెద్దపల్లి వార్త



# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష పడింది. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తిని గోదావరిఖని ప్రిన్సిపల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట్ సచిన్ రెడ్డి ముందు హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన మేజిస్ట్రేట్ సదరు వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు శిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరూ కూడా మద్యం తాగి వాహనాలు నడపరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. రాంగ్ రూట్ లో ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటివి చేయకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

# జిల్లాలో పుష్కలంగా యూరియా నిల్వలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రస్తుత వానాకాలం 2026 సీజన్‌కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18,750 మెట్రిక్ టన్నుల యూరియా, అంటే 4,12,511 యూరియా బస్తాలు నిల్వలో ఉండి, యూరియా బుకింగ్ యాప్ ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రతి వారం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌తో పాటు ఇతర కంపెనీల నుంచి యూరియా నిల్వలు జిల్లాకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల సరఫరాపై వ్యవసాయ శాఖ పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తోందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్ల పంటల విత్తనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ప్రస్తుతం యూరియా బుకింగ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని, మరో రెండు లేదా మూడు రోజుల్లో యాప్‌ను తిరిగి ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. కావున పెద్దపల్లి జిల్లా రైతులు అందరూ యూరియా బస్తాల లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై మల్లేష్ ని కలిసి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు, పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, వడ్కాపూర్ సర్పంచ్ పుల్లూరు ప్రశాంతి వేణుగోపాల్ రావు, సూర ప్రభుదాస్, మెండ తిరుపతి, పెంట కావేరి కిషోర్, మచ్చ అరుణ యాదగిరి, నల్ల నరేందర్ రెడ్డి, లంక స్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ పాతకుల అనిల్ పాల్గొన్నారు.

# సహకార సంఘం పాలకవర్గం..

## సిబ్బందిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**చొప్పదండి,ప్రభాతవార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పనితీరును, వాటిని సహకార సంఘం పాలకవర్గం, సిబ్బంది అమలుపరచుతున్న తీరును అభినందిస్తూ బుధవారం కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన ఔషధీ కేంద్రాన్ని పరిశీలించారు. పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. బయట సాధారణ మెడికల్ షాపులలో దొరికే మందులు జన ఔషధీ కేంద్రాలలో 50 నుంచి 80 శాతం వరకు తక్కువ ధరలకు లభిస్తాయి అని, అందరూ వీటిని వాడుకోవాలని సూచించారు. అలాగే సంఘ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను కేంద్రమంత్రి సందర్శించారు ఈ సందర్భంగా నిర్మాణపు పని తీరును పరిశీలించారు సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి గారు ప్రాజెక్టు వివరాలను కేంద్ర మంత్రివర్యులకు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా చొప్పదండి సంఘానికి ఈ సోలార్ పవర్ ప్రాజెక్టు ప్లాంట్ మంజూరు చేయడం జరిగిందని, దీనికి నాబార్డ్ ద్వారా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కరీంనగర్ నుండి మూడు కోట్ల 40 లక్షల రుణం మంజూరు అయిందని, సంఘ వాటగా 40 లక్షలు మొత్తంగా ప్రాజెక్టు వ్యయం మూడు కోట్ల 80 లక్షలు నిర్మాణానికి అవుతుందని, దీని ద్వారా సంఘానికి ప్రతి ఏటా దాదాపు 50 లక్షల అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. నిర్మాణ పనులు తొందరగా ముగించి ఉత్పత్తిని ప్రారంభించాలని అధ్యక్షులు కార్యదర్శులకు సూచించారు. సంఘం ద్వారా రైతులకు విశిష్ట సేవలు అందిస్తూ సంఘాన్ని లాభాల బాటలో ముందుకు నడిపిస్తూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో అవార్డులు సాధించినందుకు గాను సంఘ పాలకవర్గాన్ని సిబ్బందిని రైతులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెలుమ మల్లారెడ్డి, డైరెక్టర్లు గుర్రం ఆనంద్ రెడ్డి కోసం తిరుపతిరెడ్డి నాంపల్లి మల్లయ్య మంగళరావు మల్లారెడ్డి, దుర్గం పద్మ, బండారి కొమురయ్య, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## మాజీ ఉప సర్పంచ్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**చొప్పదండి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామ మాజీ ఉప సర్పంచ్ భైరగోని కిట్టు గౌడ్ ను బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. ఈ మేరకు గత కొన్ని రోజుల క్రితం కిట్టు గౌడ్ తండ్రి మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలను కిట్టు గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి రోల్ మోడలుగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గ తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 70 లక్షల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.మంగపేట, నారాయణపూర్, లక్ష్మీదేవి పెల్లి,గ్రామాలలో 50 లక్షలతో మహిళ సంఘ భవనం నిర్మాణానికి లక్ష్మీదేవి పల్లిలో 19.98 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళల ఆర్థిక సామాజిక వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామాల్లో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుగుణంగా సంఘ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందడానికి గ్రామాల్లో ప్రాథమిక ఉపకేంద్ర భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి 2000 ఈత మొక్కలను నాటారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబాటి రజిత,ఎంపీడీవో ధమ్మని రాము, సింగిల్ విండో చైర్మన్ వెలిచాలా తిరుమల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్, తోట కరుణాకర్,లింగాల లింగయ్య, దీకొండ బాబా లక్ష్మీ మధు, బాస వేణి శ్రీనివాస్, దూలం కళ్యాణ్, వేముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు

**మల్యాల/ ప్రభాతవార్త**



అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్యాల మండలంలోని తాటిపల్లి ముత్యంపేట కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసాలను ప్రీస్కూల్ మేళాలను నిర్వహించి తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాలు పిల్లలకు శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడే ఆటలను పాటల అలవాట్లపై అవగాహన కల్పించారు, సూపర్వైజర్ షమీం సుల్తాన్, అంగన్వాడి టీచర్లు శోభారాణి ,మనెమ్మ, వసంత, గంగ ,ధర్మవతి

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

**మల్యాల/ప్రభాతవార్త**



మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు ఆయనకు సవరదాయ రీతిలో ఘన స్వాగతం పలికి అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు, అంతేకాకుండా ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు, కార్యక్రమంలో ఆలయ స్థానాచారి కపిందర్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, ముఖ్య అర్చకులు పెద్దరాము, అభిలాష్, శ్రీకాంత్ తో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్, రాజేందర్ రెడ్డి ,చంద్రశేఖర్ పాల్గొన్నారు

## మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కొడిమ్యాల కు బదిలీ

### అక్కడి ఎస్ఐ సందీప్ మల్యాల కు

**మల్యాల /ప్రభాతవార్త**




మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ నరేష్ కుమార్ కొడిమ్యాల కు బదిలీ అయ్యారు, అక్కడ ఎస్ఐ సందీప్ మల్యాల స్టేషన్ కి బదిలీ చేశారు, ఈ మేరకు బుధవారం సందీప్ మల్యాల స్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు, కాగా, మల్యాల ఎస్ఐ గా బాధ్యతలు నిర్వహించిన నరేష్ కుమార్ తన పదవి కాలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలతో మమేకం కావడం తో పాటు ,పలు ప్రజాసేవ కార్యక్రమాలు కూడా నిర్వహించారు, వరదలు వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాత్రి పగలు తేడా లేకుండా వరద సహాయక చర్యల్లో కూడా చురుకుగా పాల్గొన్నారు, ప్రజా సంబంధాలతో నేరాల నియంత్రణ చర్యలు చేపట్టారు, దొంగతనాలు, డ్రగ్స్ నిర్మూలనకు ప్రజల్ని చైతన్యం పరిచారు,అంతేకాకుండా సింగిల్ ఎస్ ఐ గా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు పెట్రోలింగ్ నిరంతరం నిర్వహించారు, మరోవైపు రాష్ట్రంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆలయం కు లక్షల సంఖ్యలో భక్తులు రద్దీ , హనుమాన్ జయంతుల సమయంలో ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సూచనల మేరకు సమర్థవంతంగా నిర్వహించారు, అంతేగాక పోలీస్ స్టేషన్ లో పలు రికార్డుల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించారు, స్టేషన్ కు వచ్చే బాధితులకు రిసెప్షన్ లో అందుబాటులో సేవలను కూడా విస్తరించి తనదైన శైలిలో ప్రజలను ఆదరించారు, ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, తన విధి నిర్వహణలో తనపై నమ్మకంతో విధుల నిర్వహణలో సహకరించిన ఉన్నత అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

## ఎమ్మెల్యే సత్యం సమక్షంలో

### కాంగ్రెస్ లో చేరిన మ్యాడంపల్లి సర్పంచ్

**మల్యాల/ ప్రభాతవార్త**



మల్యాల మండలంలోని మ్యాడంపల్లి సర్పంచ్ గాతం అంజయ్య బుధవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై పార్టీలో చేరినట్లు ప్రకటించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ , సర్పంచి ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, మానాల సర్పంచ్ పాపారావు , మ్యాడంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు దిండు ప్రవీణ్, అమరేందర్ ,రాజగంగయ్య, మహేష్ ,అంజయ్య పాల్గొన్నారు

## మల్యాల మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ముత్యం రెడ్డి

### అభినందించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

**మల్యాల /ప్రభాతవార్త**



మల్యాల మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ముత్యంపేట గ్రామ ఉపసర్పంచ్ కందారి ముత్యం రెడ్డి బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతనంగా ఎన్నికైన ముత్యంరెడ్డిని అభినందించారు, మండలంలోని ప్రతి గ్రామం ప్రగతి పథంలో దూసుకుపోవడానికి ఉప సర్పంచ్ల ఫోరం బలమైన శక్తిగా ఎదగాలని ఆయన అన్నారు, గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఫోరం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు, కార్యక్రమంలో మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు,

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నివాసం ముందు నిరసన

### నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసాన్ని గ్రామపంచాయతీ కార్మికులు ముట్టడించారు. వేములవాడ తెలంగాణ చౌక్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన కార్మికులు ఎమ్మెల్యే ఇంటి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గ్రామపంచాయతీ కార్మికులను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక శాఖ మంత్రి సీతక్క మౌనం వెనుక కారణమేంటని ప్రశ్నించిన కార్మికులు, తమ



సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామపంచాయతీ కార్మికుడికి నెలకు రూ.25 వేల వేతనం కల్పించడంతో పాటు రూ.20 లక్షల బీమా సదుపాయం ప్రకటించాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.




# ప్రభుత్వ బడిని కాపాడేందుకు గ్రామం ఏకగ్రీవ తీర్మానం

**రుద్రంగి ప్రభాత వార్త :**

ప్రభుత్వ విద్యను పరిరక్షి ంచి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను



తిరిగి విద్యార్థులతో కళకళలాడేలా చేయాలనే సంకల్పంతో మానాల గ్రామస్తులు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. రుద్రంగి మండలం మానాల గ్రామంలో విద్యార్థుల కొరత కారణంగా ప్రభుత్వ పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడటంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు ఏకమయ్యారు. గ్రామంలోని చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామసభలో నిర్ణయించారు. అంతేకాకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులు గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకు అలాగే సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని గ్రామ పెద్దలు తెలిపారు. విద్యార్థులకు కావాల్సి న మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా బోధన అందేలా విద్యాశాఖ అధికారులతో చర్చిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులు బలపడితేనే గ్రామీణ విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యను ఆదుకోవాలని గ్రామ నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం గ్రామం మొత్తం ఒకే వేదికపైకి రావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్, లక్కాకుల రమేష్, పిసరి భూమయ్య, లక్కాకుల శ్రీనివాస్, చెదలు నవీన్, నాంచారి రాకేష్, పాల గణేష్ అన్ని సంఘాల సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాలకు విరాళం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విరాళం అందజేసినట్లు సర్పంచి జిన్నా అనూష తెలిపారు. బుధవారం మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన షాబుద్దీన్ పాఠశాల అభివృద్ధి కోసం రూ. 5 వేలు నగదుతో పాటు క్రికెట్ జట్టుకు బ్యాట్లను సైతం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న షాబుద్దీన్ కు గ్రామం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జిన్నా అనిల్ కుమార్, క్రికెట్ క్రీడాకారులు ఉన్నారు.

## పంట పొలాలకు ఉపాధి మట్టి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



ఉపాధి హామీ పనుల ద్వారా వ్యవసాయ భూములకు మట్టిని తరలించినట్లు సర్పంచి కుంటెల్లి నాగరాజు తెలిపారు. బుధవారం మండలంలోని సుద్దాల గ్రామం ఊర చెరువులో ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకమును వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని, అప్పుడే పూర్తిస్థాయిలో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ సాయి, వార్డ్ మెంబర్స్ ఎర్రవెల్లి విజయ్ కుమార్, బుర్ర రమేష్ గౌడ్, సెక్రటరీ అభిలాష్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, ఉపాధి కూలీలు ఉ న్నారు.

# ముస్లిం సర్పంచుల ఐక్యతతో గ్రామాలాభివృద్ధి

### -సర్పంచ్ యాస్మిన్ పాషా

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



ముస్లిం సర్పంచుల ఐక్యతతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ షేక్ యాస్మిన్ పాష అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర మైనార్టీ ముస్లింలను సన్మాన కార్యక్రమం నిర్వహించగా మండలంలోని బావుసాయిపేట సర్పంచ్ షేక్ యాస్మిన్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని ముస్లిం సర్పంచులు గా ఎన్నికైన 156 మంది సర్పంచులను బీసీ ముస్లింల ఐక్యత చాటాలని మాజీ డిజిపి పూర్ణచంద్రరావు, బిసి టైమ్స్ ఎడిటర్ సూర్యారావు ల అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్న బీసీ ముస్లిం సర్పంచులను ఇక తాటిపైకి తీసుకు రావడం, రాష్ట్రంలో బీసీ ముస్లిం, ప్రజాప్రతినిధులకు మరింత ఆత్మ విశ్వాసాన్ని, ఉత్సా హాన్ని నింపిందన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష ్యంగా పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి, గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు ధైర్యంనిచ్చారన్నారు. బీసీ ముస్లిం సర్పంచులకు లభించిన ఈ గౌరవం సమాజానికి గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షబ్బీర్ రిటైర్డ్ ఐ ఎఫ్ ఎస్ అధికారి వాహిద్, రిటైర్డ్ తహసిల్దార్ విజయ్ కుమార్, కోనరావుపేట కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ముస్లిం సర్పంచ్ లు పాల్గొన్నారు.

## వై జంక్షన్ వద్ద హైమాస్ట్ లైట్

### -సర్పంచ్ నరేష్ నాయక్

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :**

జై సేవాలాల్ భూక్యా రెడ్డి పరిధిలో ఉన్న వై జంక్షన్ వద్ద హైమాస్ట్ ఫ్లడ్ లైట్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నరేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ప్రత్యక చొరవతో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.లక్ష విలువగల హైమాస్ట్ లైటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధాన కూడలిలో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు రాత్రి సమయంలో భద్రత పెరగడంతో పాటు రాకపోకలకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, గ్రామ ఉప సర్పంచ్ రాజు నాయక్, తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగరాజు, అజీమ్ పాషా, దేవేందర్, రాజు, బానోత్ రాజు , కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.



## ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**ప్రభాత వార్త కోనరావుపేట**



పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ కోనరావుపేట పాఠశాలలో బుధవారం ఒకటి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం, మండల విద్యాధికారి మురళి నాయక్ విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పాఠ్యపుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల పరిసరాలు ముదారి శ్రీనివాస్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఉత్తం విజయ్ కుమార్, ఉపాధ్యా యులు భాస్కర్, రాము, వెంకటేష్, సంజీవ్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో, స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డూప్రసాదాన్ని అంద జేసి, సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జి.శ్రావణ్ కుమార్, ప్రొటోకాల్ అండ్ టెంపుల్ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త

# పోల్కమ్మ కుంట దారిని ఆక్రమించి అక్రమంగా కాలువ తవ్వకం

-ఇబ్బందులు పడుతున్న రైతులు, గ్రామస్తులు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మంథని మండలం బిట్టుపల్లి గ్రామ పరిధిలోని పోల్కమ్మ కుంట రహదారిని కొందరు వ్యక్తులు జేసీబీ సహాయంతో కాలువగా తవ్వడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు, రైతులు ఉపయోగిస్తున్న ఈ దారి గుండా గోపాల్పూర్ క్రాస్ రోడ్డు వరకు రాకపోకలు సాగించేవారు. అంతేకాకుండా గ్రామ స్మశానవాటికకు వెళ్లేందుకు కూడా ఇదే ప్రధాన మార్గంగా ఉపయోగపడుతుందని స్థానికులు తెలిపారు. కాలువ తవ్వడం వల్ల ప్రస్తుతం వ్యవసాయ భూములకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు మాత్రమే కాకుండా కనీసం ఎడ్లబండ్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ పనులు వేగంగా సాగాల్సిన సమయంలో దారి మూసుకుపోవడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా మరణిస్తే స్మశానవాటికకు వెళ్లేందుకు కూడా ప్రత్యామ్నాయ మార్గం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తవ్విన కాలువను పూడ్చివేసి పాత దారిని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.



## గ్రామాల్లో ప్రారంభమైన మొహరం వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రాంతంలో ముఖ్యమైన పండుగలో మొహరం వేడుకలు ఒకటి. హసేన్ హుస్సేన్ల వీరత్వానికి ప్రతీకగా ఈ మొహరం వేడుకలు జరుపుకోవడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకలను కుల మతాలకతీతంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు మొహరం నెల మొదట వ తేదీ అనగా బుధవారం నుండి ప్రారంభమై మొహరం నెల 10 తేదీ వరకు పీరీల పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఆయా ఆశుర్ ఖానా (పీరీలను కూర్చుండబెట్టే స్థలం) లో డప్పు చప్పుళ్ళ మధ్య కూర్చోబెట్టడం ఆనవాయితీ. 5వ రోజు పీరీల వద్ద గుండం తీసి రోజు అందులో కట్టెలు వేసి గుండం మంట పెట్టి చుట్టూ తెలంగాణ యాసలో పాటలు పాడుతారు. సాయంత్రం అయితే యువకులు మసీదుల వద్దకు చేరి పాటలు పాడుతూ గుండం చుట్టూ ఆడతారు. ఎనిమిదవ రోజు చిన్న సర్గతి సందర్భంగా పీరీలను లేపి గ్రామంలో ఊరేగించి మళ్లీ యధావిధిగా ఆయా ఆశుర్ఖానాలోనే ప్రతిష్టింప చేస్తారు. తొమ్మిదవ రోజు గ్రామంలో బెల్లం పానకం చేసి ఆయా పానకాన్ని కొత్త మట్టికి లో పోసి డప్పు చప్పుళతో మసీదు వద్ద కు తీసుకువచ్చి పీర్లకు సమర్పిస్తారు. అనంతరం పదవరోజు పెద్ద సర్గతి సందర్భంగా భారీ ఎత్తున పీరీలను లేపి గ్రామంలో ఊరేగిస్తారు. భక్తులు భారీగా తరలివచ్చి పీరీలకు దటీలు, కుడుకలు సమర్పిస్తారు. పీరీల వద్ద మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆయా పీరీలను చెరువుల వద్దకు తీసుకువెళ్లి శాంతింప చేస్తారు. కుల మతాలకతీతంగా ఈ మొహరం వేడుకలు గ్రామాల్లో జరుపుకుంటారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ నూతన ఉపాధ్యక్షుడిగా బుద్దారి బుచ్చన్న నియామకం

**రామగిరి ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 202627 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని నియమించింది. ఇందులో భాగంగా క్లబ్ ఉపాధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక సేవకుడు లయన్ బుద్దారి బుచ్చన్న నియమితుల య్యారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, నాయకులు మాట్లాడుతూ బుచ్చన్న సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముం దుండి ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన బుచ్చన్న మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన క్లబ్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ ప్రతిష్టను మరింత పెంపొందించేలా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా రావికంటి రామయ్య జయంతి

**మంథని ప్రభాతవార్త:**



మంత్రకూట వేమన, ప్రజాకవి, రావికంటి రామయ్య గుప్త 90వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారుమంథనిలోని వారి కాంస్య విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శశి భూషణ్ కాచే, ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొమురవెల్లి విజయ్ కుమార్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్ రావికంటి రామయ్య తనయుడు, సీనియర్ జర్నలిస్ట్ రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో రావికంటి రామయ్య గుప్త సంస్మరణ సభ జరిగింది. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కొమురవెల్లి విజయ్ కుమార్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కవిత్వం, సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరిచిన రావికంటి రామయ్య కీర్తి అజరామరంగా నిలిచిపోతుందని మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాకవిగా పేరొందిన ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఆర్య వైశ్య సంఘం నిర్వహించడం హర్షణీయమని ఆయన అన్నారు. మంథని గడ్డ అనేక మంది మహామహులకు జన్మనిచ్చిందని జిల్లా పెన్షనర్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రామడుగు మారుతి అన్నారు. వారందరి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వారిని స్మరించడం ద్వారా భావితరాలు స్ఫూర్తి పొందుతాయని అభిప్రాయపడ్డారు. వారి చరిత్రను అక్షరబద్ధం చేయాల్సిన అవసరం ఉందని రావికంటి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు కొండేల మారుతి మాట్లాడుతూ రావి కంటి రామయ్య ఉపాధ్యాయుడిగా, కవిగా తనదైన ముద్ర వేశారన్నారు. మంథని ప్రముఖుల చరిత్రను వెలుగులోకి తీసుకు రావడానికి చాలా కాలంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొమురవెల్లి విజయ్ కుమార్, సత్యనారాయణ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఆజంఖాన్, రావికంటి సదానందం, మాడిశెట్టి సుదర్శన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఊరు కొలుపు మహోత్సవం

రెండవ రోజు శాస్త్రోక్తంగా హోమ పూజలు, కుంకుమార్చనలు

నేడు దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో ఊరు కొలుపు మహోత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. గ్రామంలో భక్తిభావం ఉట్టిపడేలా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మొదటి రోజు మంగళవారం నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం రెండవ రోజు బుధవారం నాడు ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా హోమ పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు. గ్రామ రక్షణ కోసం, ప్రజల ఆయురారోగ్యాల కొరకు ప్రత్యేకంగా దిష్టి గుమ్మడికాయ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మూడవ రోజు గురువారం నాడు అత్యంత కీలకమైన దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు వెల్లడించారు. ఈ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని, దేవతామూర్తుల కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు కోరారు.



## ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

-సర్పంచ్ మెంగని సమత తిరుపతి

**ముత్తారం, ప్రభాతవార్త:**



ప్రైవేట్ బడులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలని హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి అన్నారు. ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో పనులు చేసుకుంటున్న ఉపాధి హామీ కూలీల వద్దకు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు స్వయంగా వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కూలీలను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందుతుందని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సమత, అంగన్వాడీ టీచర్ సరోజన, ఉప సర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్ల లత తిరుపతి, చేనవేన సాయి కుమార్, యార సునిత రాజిరెడ్డి, అద్దూరి మోహన్, బండారి రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవం

-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ప్రేమలత దంపతులు, ముత్తారం మండల అధ్యక్షుడు దొద్ద బాలాజీ పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ముత్తారం మండల ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని సీఐగా బుద్దే స్వామి బాధ్యతల స్వీకరణ

**మంథని ప్రభాతవార్త:**



మంథని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా బుద్దే స్వామి బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా పోలీస్ అధి కారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ బుద్దే స్వామి మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలను అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, నేరాల నియంత్రణకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

# నూతన హంగులతో గౌతమ్ విద్యా మందిర్ పాఠశాల ప్రారంభం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



గొల్లపల్లి మండల కేంద్రంలో గత 34 సంవత్సరాలుగా విద్యా సేవలను అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన గౌతమ్ విద్యా మందిర్ పాఠశాల నూతన భవనంలోకి మారింది. మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద నిర్మించిన విశాలమైన నూతన భవనంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర మల్లేశం మాట్లాడుతూ, గత 34 సంవత్సరాలుగా గౌతమ్ విద్యా మందిర్ పాఠశాల అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందన్నారు. ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు గురుకుల, మోడల్ స్కూల్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. ప్రతి ఏడాది తమ పాఠశాల నుంచి ఐదు నుంచి పది మంది విద్యార్థులు గురుకుల, మోడల్ స్కూళ్లలో ప్రవేశాలు పొందుతున్నారని, ఇది పాఠశాల నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు, ఉత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో నూతన భవనంలోకి మార్చినట్లు తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పాఠశాలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. నూతన విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడి వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త**

విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం కోసం డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహించేందుకు రూపొందించిన "తెలంగాణ బడి" విద్యా వెబ్‌సైట్‌ను రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ధర్మపురి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డా. గొల్లపెల్లి గణేష్ ఇట్టి వెబ్ సైట్ రూపొందించగా, తెలంగాణ రాష్ట్ర తెలుగు పాఠ్యాంశాలకు సంబంధించిన డిజిటల్ పాఠాలు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పేపర్లు, ఇంటరాక్టివ్ క్విజ్‌లు, మరియు వ్యాకరణ అంశాలను విద్యార్థులకు సులభంగా, ఉచితంగా



అందుబాటులో ఉంచడమే ఈ వెబ్‌సైట్ ఉద్దేశమని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గణేష్ చేస్తున్న కృషి ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

-డ్రైనేజీలను శుభ్రం చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది



**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండల కేంద్రంలో గచ్చిబావి ప్రాంతంలోని మురికి కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు... దోమల స్వైర్య విహారం.... అనే వార్త కథనం మంగళవారం ప్రచురణ కాగా స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం డ్రైనేజీలను శుభ్రం చేశారు, డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో కల్వర్టుల వద్ద, మరికొన్ని చోట్ల మురుగునీరు రోడ్లపైకి చేరి దుర్వాసన వేద జల్లడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోగా వార్త కథనంతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్పందించి సిబ్బందితో డ్రైనేజీలను శుభ్రం చేయించారు,

## గ్రామ కార్యదర్శి మోనికకు ఘన వీడ్కోలు

**బీర్‌పూర్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కందెనగుంట



గ్రామంలో గత 6 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అత్యంత నిజాయితీగా, నిస్వార్థంగా సేవలు అందించి, బదిలీపై వెళ్తున్న మోనికకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు భావోద్వేగ భరితంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్సయ్య, నూతన గ్రామ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ఆరేళ్లుగా వెనుకబడిన ఈ ప్రాంతంలో మోనిక కేవలం ఒక ప్రభుత్వ అధికారిలా కాకుండా, ప్రతి ఇంట్లో ఒక కుటుంబ సభ్యురాలిగా కలిసిపోయి సేవలందించారని గ్రామస్థులు కొనియాడారు. ఆమె బదిలీపై వెళ్తుండటంతో కందెనగుంట గ్రామ ప్రజలు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఒక కార్యదర్శి బదిలీ అవుతుంటే ఊరంతా ఇంతలా బాధపడటం ఆమె సంపాదించుకున్న నమ్మకానికి, నిష్కళంకమైన సేవకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మోనిక మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కందెనగుంట గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, ఉద్యోగ రీత్యా బదిలీలు తప్పనిసరి అయినప్పటికీ, ఈ గ్రామం తనకు అందించిన ఆదరాభిమానాలు, మధుర అనుభూతులు జీవితాంతం మర్చిపోలేని జ్ఞాపకాలుగా తన వెన్నంటే ఉంటాయని కళ్లల్లో నీళ్లతో తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యదర్శి నరేష్, గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని మోనికకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఒక్క ఫోన్‌కాల్‌తో చిన్నారికి ప్రాణదానం

రక్తదానం చేసి మానవత్వం చాటిన డీజే ఖాజా జహంగీర్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**




ఆపదలో ఉన్న చిన్నారికి ఒక్క ఫోన్‌కాల్‌తో స్పందించి రక్తదానం చేసి ప్రాణాధారంగా నిలిచిన సుల్తానాబాద్‌కు చెందిన డీజే ఖాజా జహంగీర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన సేవా స్ఫూర్తిని స్థానికులు అభినందించారు. వివరాల్లోకి వెళ్తే.. ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన దంపతులకు ఇటీవల పాప జన్మించింది. ప్రస్తుతం 22 రోజుల వయస్సు గల ఆ చిన్నారికి కరీంనగర్ ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో చికిత్స అందుతుండగా అత్యవసరంగా బి ప్లస్ రక్తం అవసరమైంది. ఈ విషయాన్ని చిన్నారి తండ్రి సంతోష్, గాలిపెల్లి కుమార్ ద్వారా యువసంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకుడు తుమ్మ నిశాంత్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న తుమ్మ నిశాంత్ వెంటనే స్పందించి సుల్తానాబాద్‌కు చెందిన సామాజిక సేవకుడు ఖాజా జహంగీర్ కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఖాజా జహంగీర్ భాయ్ సుల్తానాబాద్ నుంచి కరీంనగర్‌కు చేరుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసి చిన్నారికి ప్రాణాధారంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒకరి ప్రాణాలను కాపాడగలదు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన ఖాజా జహంగీర్ భాయ్‌ను చిన్నారి కుటుంబ సభ్యులు, సుల్తానాబాద్ యువకులు, తుమ్మ రాజు కుమార్, గాలిపెల్లి కుమార్, తుమ్మ నిశాంత్ తదితరులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన అడ్డగుంట కుమార్ కాలు కు వస్క్యులర్ సర్జరీ అయి, ఇబ్బంది పడుతుంటే, ఈ మేరకు బుధవారం తేలుకుంట గ్రామ వార్డు సభ్యులందరూ కలిసి రూ,,5500/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన గ్రామ వార్డు సభ్యులకు కుమార్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ధర్మపురి వార్త



## బూత్ స్థాయి ఏజెంట్లకు నేడు ప్రత్యేక శిక్షణ

**గోదావరిఖని, ప్రభాత వార్త:**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ స్థాయి ఏజెంట్లకు (బీఎల్ఏ) శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు రామగుండం తహసీల్దార్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) రామగుండం, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 262 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బీఎల్ఏలకు మొదటి విడత శిక్షణ అందించనున్నారు. గోదావరిఖనిలోని పీటీఎస్‌లో ఉన్న కాకతీయ కళ్యాణ మండపంలో గురువారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. సంబంధిత పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఏజెంట్లు తప్పనిసరిగా హాజరై ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని తహసీల్దార్ సూచించారు.

## మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ పటేల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మున్నూరు కాపు సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన 23వ వార్డ్ కౌన్సిలర్ జడల సురేందర్ పటేల్‌ను మున్సిపల్ చైర్మన్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకెనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన

సర్పంచ్ స్రవంతి సుధాకర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫలాలు ఆకెనపల్లి గ్రామంలో కనిపిస్తున్నాయి. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు అంతర్గాం మండలంలోని ఆకెనపల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారులు గెల్లు చంద్రకళ-బాపన్న, ఐలవేణి సరిత-స్వామి దంపతులు తమ నూతన గృహాల్లోకి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రవేశించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ గృహప్రవేశం చేసిన కుటుంబాలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ పేదల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి రాజ్‌కుమార్, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

- -పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి
- -నెలవారీ నేర సమీక్షా సమావేశంలో సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. బుధవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ గౌష్ ఆలం అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం సుదీర్ఘంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్‌వోలు , విభాగాధిపతులు పాల్గొని, తమ పరిధిలోని కేసుల డైరీలను సమర్పించి కేసుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారుమహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో , ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, మరియు తీవ్రమైన నేరాల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. మహిళా పోలీస్ సిబ్బందికి ఖిల్లా కోర్ట్స్‌ఖి విధులను కేటాయించాలని, షీ టీమ్స్‌ఖి ద్వారా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించాలని స్పష్టం చేశారు.నగరంలో ఖివిజిబుల్ పోలీసింగ్‌ఖి స్పష్టంగా కనిపించాలని, రాత్రి పగలు పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి, వారి ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, బస్ డిపోలు, రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేసి మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**నేపాలీ కార్మికుల వివరాల నమోదు:**



ఇటీవల జరిగిన నేపాలీ ముఠాల ఘటనలను దృష్టిలో ఉంచుకుని, కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న 1000 మందికి పైగా ఉన్న నేపాలీ కార్మికుల వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.హోటళ్ళు, లాడ్జీలలో సరైన గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లు సరిచూసుకున్న తర్వాతే గదులు ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్యాంకులు, జ్యువలరీ వ్యాపార సంస్థల్లో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి భద్రతా ప్రమాణాలపై తగు సూచనలు చేయాలన్నారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్, శబ్ద కాలుష్యం, టింటెడ్ గ్లాస్, పాఠశాల విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.కమిషనరేట్ వ్యాప్తంగా కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, పాత కెమెరాల జియోట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం కోర్టు అధికారులతో నిర్వహించిన సమీక్షలో... ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీపడే కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సీపీ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఏసీపీలు శ్రీనివాస్ జి, విజయకుమార్, వెంకటస్వామి,యాదగిరిస్వామి మాధవి, ప్రతాప్ లతోపాటు కమిషనరేట్ పలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ మార్కెట్లో తైబజార్ కాంట్రాక్టర్ దౌర్జన్యం

- -పండ్ల పెట్టెలను రోడ్డుపై పడవేసిన కాంట్రాక్టర్
- -నిబంధనల కంటే అధికంగా డబ్బులు
- -ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, వ్యాపారులు
- -అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

వేములవాడ పురపాలక సంఘం పరిధిలో తైబజార్ కాంట్రాక్టు హక్కులు దక్కించుకున్న నిర్వాహకులు రైతులను చిరువ్యాపారులను నిలువు దోపిడీ చేస్తున్నారు.వేములవాడ మునిసిపల్ పరిధిలో తైబజార్ కాంట్రాక్టు హక్కులు దక్కించుకున్న నిర్వాహకులు రైతులు, చిరువ్యాపారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. పండించిన పంటను నేరుగా విక్రయించుకుందామని వేములవాడ కూరగాయల మార్కెట్ కు వస్తే తైబజార్ కాంట్రాక్టర్‌కు నోటి నుంచి వచ్చిందే, ఆయన చెప్పిందే వేదంలా బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. జగిత్యాల జిల్లా నల్లగొండ గ్రామ పరిధిలో మామిడి తోటలు లీజుకు తీసుకున్న కొండయ్య, లక్ష్మీ దంపతులు సీజన్ ప్రారంభమైన నాటి నుంచి మామిడి పండ్లను వేములవాడ మార్కెట్ తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నారు. ఒక్కో రోజు మూడు, నుంచి ఐదు పెట్టెల వరకు తీసుకువచ్చి అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.అయితే కాంట్రాక్టర్‌కు నిబంధనల ప్రకారం కేవలం రూ. 20 లు మాత్రమే చెల్లించాల్సి ఉండగా రైతులు, చిరువ్యాపారులు తీసుకొచ్చిన పండ్ల పెట్టెల ఆధారంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. ఒక్కోపెట్టెకు రూ. 30 నుంచి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా సమయం ఆలస్యమైనా, వ్యాపారం



లేకపోయినా కాంట్రాక్టర్ మాత్రం అడిగిన కాడికి ఇవ్వకుంటే బూతు పురాణాలతో దాడులకు పాల్పడుతున్నారని మహిళా రైతులు ఆవేదనతో వ్యక్తం చేశారు.బుధవారం మార్కెట్ కు తెచ్చిన మామిడి పండ్ల కు 200 రూపాయలు డిమాండ్ చేయడంతో అంత ఇచ్చుకోలేనని వంద రూపాయలు ఇస్తానని వేడుకున్నప్పటికీ సదర్ కాంట్రాక్టర్ పండ్ల పెట్టెలను తన్ని రోడ్డుపై చిందరవందర చేశారు. నెల రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో మిర్చి పంటను పండించిన రైతులు కూడా వేములవాడలో విక్రయించేందుకు రాగా వారిపై కూడా ఇదే తరహాలో దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎలాంటి రసీదులు ఇవ్వకుండానే దాడులకు పాల్పడుతున్నాడని, కాంట్రాక్టర్ ఆగడాలపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూరగాయల మార్కెట్ లో కాంట్రాక్టర్ కు నిబంధనలు విధించి రైతుల వద్ద నుండి డబ్బు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు రైతులు కోరుతున్నారు

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో, స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూప్రసాదాన్ని అందజేసి, సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జి.శ్రావణ్ కుమార్, ప్రొటోకాల్ అండ్ టెంపుల్ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు
# పంపిణీ చేసిన మంత్రి

**వెల్గటూర్ ప్రభాతవార్త:**



గత బీఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల కొరకు లబిద్దారులు కరీంనగర్ వెళ్లే పరిస్థితి ఉండేదని నేడు ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లోనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు 91 మంది లబ్ధిదారులకు రూ 31 లక్షల 3వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కరీంనగర్ లో అందించే వారని ఇది పేద ప్రజలకు భారంగా ఉండేదని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల సైతం స్థానికంగా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడానికి వస్తున్నాయని గృహ ప్రవేశాలకు వెళ్లిన సందర్భంలో పేదల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

**గౌడన్న లకు అండగా నిలుస్తాం**

వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామంలో ఇటీవల దగ్ధమైన ఈత వనాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. అగ్ని ప్రమాదంతో జరిగిన తీరును, నష్టం వివరాలను స్థానిక గౌడ సంఘం నాయకులు మంత్రికి వివరించారు. నష్టపోయిన గౌడన్నలకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగదేవ్ పేట గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం తో పాటు పెద్దమ్మ ఆలయంలో బోరుబావి తవ్వించడంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరగా గ్రామస్తులు కోరిన పను లు పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# ఈనెల 21న నీట్ పరీక్ష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

దేశవ్యాప్తంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ పునఃపరీక్షకు జగిత్యాల జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో మొత్తం 807 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ,ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.లత జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా,అత్యంత పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వివరాలను పరిశీలిస్తే.. జగిత్యాల ధర్మపురి రోడ్డులోని ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలతో పాటు,నాచుపల్లి కొండగట్టులోని జేఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 నిమిషాల వరకు జరగనుండగా,దివ్యాంగ విద్యార్థులకు మాత్రం సాయంత్రం 6:20 నిమిషాల వరకు అదనపు సమయం కేటాయించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లత విజ్ఞప్తి చేశారు.అభ్యర్థులు తమ వెంట కొత్త అడ్మిట్ కార్డులను మాత్రమే తీసుకురావాలని,పాత కార్డులు చెల్లవని స్పష్టం చేశారు.అడ్మిట్ కార్డుపై సూచించిన చిరునామా ప్రకారమే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రధాన ద్వారాలు మూసివేస్తారని తెలిపారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు ఏదైనా ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డు, పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో అంటించిన ఫారమ్‌తో పాటు అదనంగా రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు రెండు అడ్మిట్ కార్డులను తీసుకురావాల్సి ఉంటుందని,పరీక్ష ముగిసిన తర్వాత ఒక కార్డును అక్కడి సిబ్బందికి సమర్పించి,రెండో కార్డును తమ వెంట తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొలుముల దామోదర్ ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త



కొలుముల దామోదర్ ఫౌండేషన్ ద్వారా రూ,, 5,000/ అందజేసిన అమరగాని ప్రదీప్ కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న జూలపల్లి మండల కేంద్రానికి చెందిన వొళ్ళాజీ రాజేశం దీన పరిస్థితి కి చలించిన కొత్తూరు వాసి, ఎన్నారై కొలుముల దామోదర్ తన ఫౌండేషన్ ద్వారా 5,000/ రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అందించారు.ఈ మేరకు బుధవారం ఆయన బీజేపీ సీనియర్ నాయకులు కొమ్మ ఐలయ్య,మేరుగు కనకయ్య,దొడ్ల రాజయ్య,గనవేని అజయ్ లతో వొల్లాజీ రాజేశం కుటుంబాన్నీ పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజేశం కు అందచేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రాజేశం యొక్క దీన పరిస్థితి గురించి వారి నాయి బ్రాహ్మణ సామాజిక వర్గ కుల సంఘం సభ్యులు వొళ్ళాజి శ్రీనివాస్ తన దృష్టికి తీసుకురాగా తన బాల్య మిత్రుడు కొత్తూరు వాసి అయిన ఎన్నారై (కెనడా) కొలుముల దామోదర్ దృష్టికి తీసుకెళ్లగా తాను మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించారని తెలిపారు.ఎంతోమంది నిరుపేదల పెళ్లిళ్లకు,ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తున్న తన మిత్రుడు కొలుముల దామోదర్ సహృదయానికి తాను ధన్యవాదములు తెలుపుతున్నాని చెప్పారు.మన మండలంలో ఎవరికైనా తీవ్ర ఇబ్బందులు ఉంటే తన శక్తి మేరకు సహాయం చేస్తానని దామోదర్ చెప్పారని,గతంలో కూడా మన మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వారికి మన మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.అలాగే రాజేశం కుటుంబానికి సహకారం అందించిన కొలుముల దామోదర్ కి, సహకరించిన బీజేపీ నేత అమరగాని ప్రదీప్ కుమార్ కి కుటుంబ సభ్యులు,నాయి బ్రాహ్మణ సంఘం పక్షాన ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వొల్లాజి స్వామి,ఉపాధ్యక్షులు వొల్లాజి చంద్రమోహన్,కోశాధికారి ముత్యాల వేణు,కార్యదర్శి అందుర్తి శంకరయ్య,వొల్లజి రమేష్ ,సభ్యులు వొల్లాజి శ్రీనివాస్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుపై సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం పౌరసరఫరాల కమిషనర్ కార్యాలయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, అదనపు కలెక్టర్‌తో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాకు చెందిన డిఆర్ డిఓ,డిసిఓ,డిఎం,డిసిఎస్ఓ తదితర శాఖల అధికారులు పాల్గొనగా, వరిధాన్యాల కొనుగోళ్లు,సీఎంఆర్ సేకరణపై విస్తృతంగా చర్చించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఇటీవలే ముగిసిన యాసంగి 202526 సీజన్‌ను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసినందుకు సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు,సిబ్బందిని విజిలెన్స్ ఉన్నతాధికారులు ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ సీజన్‌లో వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న రైస్ మిల్లర్లు,తమ మిల్లుల్లో ధాన్యం బ్యాగులను లెక్కించడానికి వీలుగా, అనువుగా అమర్చాలని ఆదేశించారు. మిల్లులకు సంబంధించిన రికార్డులు,రిజిస్టర్లను వంద శాతం అప్‌డేట్ చేసి ఉంచేలా చూడాలని, ఇందుకోసం సంబంధిత పౌర సరఫరాల నాయబ్ తహసీల్దార్లు,సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.గత యాసంగి 202223 సీజన్‌కు సంబంధించిన ఖియాక్షన్ ప్యాడిఖీ కింద ప్రభుత్వానికి ఇంకా నిధులు చెల్లించాల్సి ఉన్న రైస్ మిల్లర్లు,తమ బకాయిలను త్వరితగతిన,వెంటనే ప్రభుత్వ ఖాతాలో జమ చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రస్తుత 202526 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియను ఎటువంటి ఆలస్యం లేకుండా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులు, మిల్లర్లకు దిశానిర్దేశం చేశారు.ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జగిత్యాల అదనపు కలెక్టర్,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు,ప్రొక్యూర్మెంట్ కమిటీ సభ్యులు, సివిల్ సప్లై నాయబ్ తహశీల్దార్లు,ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కజీబీవీ బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

డీఈఓకు వినతిపత్రం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లాలోని కేజీబీవీ స్కూళ్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేజీబీవీ బోధనేతర సిబ్బంది మరియు కార్మిక సంఘం (ప్రగతిశీల గిగీదిలి అనుబంధం, రిజిస్టర్ నెంబర్ 158/18) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు డీఈఓతో మాట్లాడుతూ.. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనం రూ. 25,000లకు పెంచాలని, పీఎఫ్ కటింగ్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం నుండి అధికారిక గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా సిబ్బందికి నైట్ డ్యూటీలను రద్దు చేయాలని, కాలేజీలుగా అప్‌గ్రేడ్ అయిన చోట కూడా ప్రస్తుతం ఉన్న నాన్ టీచింగ్ సిబ్బందికే అవకాశం కల్పించాలని కోరుతూ తమ సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. దీనిపై డీఈఓ సానుకూలంగా స్పందిస్తూ.. జిల్లా పరిధిలో అయ్యే పనులను తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డీఈఓను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పులేశ్వర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ, జిల్లా అధ్యక్షురాలు గొర్రెల లక్ష్మక్క, జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల జమున, ప్రధాన అధ్యక్షురాలు అజ్మీర స్వరూప, సహాయ కార్యదర్శి కళావతి, కన్వీనర్ కావ్య, సలహాదారు న్యాయవాది ఉమామహేశ్వర్ పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాల నుండి నాన్ టీచింగ్ సిబ్బంది మల్లవ జీవ లత (గొల్లపల్లి), విజయ, సంతోష (రాయికల్), పద్మా లక్ష్మి ్మ (ఇబ్రహీంపట్నం), కళావతి, హారతి, జమున (ధర్మపురి), లక్ష్మి ్మ, హనుమవ్వ, లావణ్య, సఫియా (జగిత్యాల), జమున, శ్యామల (పెగడపల్లి), అజ్మీర స్వరూప, సుంకం సుజాత (సారంగాపూర్), ఉయ్యాల కావ్య, రాజ్యలక్ష్మి ్మ, లావణ్య (బీర్పూర్), శంకరవ్వ (మల్లాపూర్) తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జార్ఖండ్ రాజధాని రాంచీలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయం పై గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ బాంబులతో దాడి చేయడాన్ని భారత్ సురక్ష సమితి నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు , చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూహిందుత్వ శక్తులు బలపడటం మోడీ నాయకత్వంలో దేశం ఒక శక్తివంతమైన దేశంగా ఎదగడాన్ని జీర్ణించుకోలేని కొన్ని మతతత్వ శక్తులు ఇలాంటి దాడులకు తెగబడుతున్నాయి అని ఆర్ఎస్ఎస్ ఒక దేశభక్తి కలిగిన సంస్థ అని ఆర్ఎస్ఎస్ దృష్టిలో ఏదైనా దేశం తర్వాతేనని దేశానికి గాని సమాజంలో గాని ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందు నిలిచేది ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి ్మ నాయకులు సింగం గంగాధర్ వేముల పోచమల్లు ఇల్లెందుల పురుషోత్తం కొత్తకొండ బాలన్న నరేంద్ర శ్రీనివాస్ ఎడమల వెంకటరెడ్డి బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయం పై రాజకీయాలు చేయవద్దు

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్రీయ విద్యాలయం పై నిజాంబాద్ ఎంపీ అరవింద్ రాజకీయాల చేయవద్దని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు..జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ వారి అనుచరులు చేస్తున్న వాఖ్యల పై స్పందిస్తూ జగిత్యాల మేధావులు ప్రజలకు తెలియజేస్తున్న కేంద్రీయ విద్యాలయం 5ఎకరాల స్థలం కేటాయింపు కు కలెక్టర్ సర్వే చేసి డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు 10 రోజుల క్రితం సంబంధిత పత్రాలు పంపించారు.అయినా కేంద్రీయ విద్యాలయం పై ఎంపీ అరవింద్ తీరు మారడం లేదు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటును కావాలని రాజకీయం చేస్తున్నారు.కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి తో 2011 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశారని 2017 లో 7 ఎకరాల స్థలం లో కి మార్చారని గుర్తు చేశారు.కేంద్రం దేశంలో ప్రతి జిల్లాకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయటం జరుగుతుంది అని జగిత్యాల జిల్లా ఏర్పడ్డ 9 ఎండ్ల కు మంజూరు ఇచ్చారని అన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పాత ఎస్పీ కార్యాలయం కేటాయించడం జరిగింది అని,కొన్ని చిన్నపాటి మరమ్మత్తులు కూడా చేపట్టడం జరిగింది అని, చల్గల్ లో 5 ఎకరాల లో స్థలం కలెక్టర్ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు పంపారని అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా కృషి చేస్తున్నారు అని అన్నారు.ఎంపీ వైఖరి మారాలని జగిత్యాల మేధావులు ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.గతంలో వాలంతరి క్షేత్రం సేవలు నామ మాత్రంగా ఉండడం వల్ల కోరగానే గత ప్రభుత్వం లో పండ్ల వ్యాపారులకు స్థలం కేటాయించడం జరిగింది.గతం లో మంత్రి గా చేసిన జీవన్ రెడ్డి హయాంలో సైతం వ్యాపారులు షెడ్లు వేసుకొని వ్యాపారం చేశారు.వారికి కూడా డబ్బులు ఇచ్చారా అని ప్రశ్నించారు.కావాలని వ్యక్తిగత దూషణలు,వ్యక్తిత్వ హననం చేయటం తగదు అని ప్రజలు అన్ని గమనిస్తారు అని అన్నారు.డబ్బుల కోసం రాజకీయాలు చేసే వ్యక్తిత్వం తనది కాదని అన్నారు.కేంద్రం చల్గల్ వాలంతరి క్షేత్రం ను శాస్త్ర వేత్తలకు రైతులు కు జాతీయ సహజ వ్యవసాయ శిక్షణ కోసం 2025 ఏప్రిల్ 26 న కేంద్రం రాష్ట ప్రభుత్వనికి వాలంతరి క్షేత్రం ఉపయోగపడాలని లేఖ పంపింది అని దానిలో భాగంగా మంత్రివర్యులు ఉత్తమ్ గారు కేంద్రీయ విశ్వవిద్యాలయం 2 ఎకరాలు,ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 10 ఎకరాలు కేటాయించారు అని అన్నారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాలంతరి క్షేత్రంను సహజ వ్యవసాయ ఆర్గానిక్ ఫామ్ కోసం ఉపయోగించాలని ఆలోచన చేస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, జ్యోతి లక్ష్మణ్ ,పిసిసి సెక్రెటరీ బండ శంకర్, నాయకులు గట్టు సతీష్, మన్సూర్, చాంద్ పాషా, కొత్తమోహన్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కమల్ ,బాలముకుందం, దుమల రాజకుమార్, అచ్యుత్ రావు ,నారపాక రమేష్, ప్రశాంత్ రావు ,బీరం రాజేష్, సాయి, ముఖేష్ ఖన్నా ,కూతురు రాజేష్ , క్యదసు నవీన్, రామకృష్ణ రెడ్డి ,నలువల సురేష్, మల్లేశం గౌడ్ ,శ్రీనివాస్, ఆరుముల్ల పవన్ ,సత్తన్న, నరేష్ ,చెట్టే మహేందర్, గంగాధర్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపెల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో జగిత్యాల జిల్లా ప్రథమ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, గ్రామస్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి,పోచమ్మ తల్లికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు,శివసత్తుల పూనకాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గంగారెడ్డి, బైతి గణేష్,అభి,రాజేష్,వినోద్,అక్షయ్,వెంకటేష్, రఘు,సాయి,సంజీవ్,మహేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో,మంగళప్రదంగా ముగియడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద రోగులకు నిపుణులైన వైద్యులతో ఉచిత శస్త్రచికిత్సలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాల రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష ్యంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు రోగులను హైదరాబాద్ కు తరలించారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వాహనంలో రోగులు హైదరాబాద్‌కు పయనమ య్యారు. హైదరాబాద్ లోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో వీరికి నిపుణులైన వైద్యులతో పరీక్షలు జరిపించి, అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు చేయించనున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసమే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వెళ్లగా, ఉపసర్పంచ్ సిరాలపు శ్రీనివాస్, గ్రామ పెద్దలు చొప్పరి శంకర్, కలవేనా శ్రీనివాస్, ఈరవేనా చంద్రమోహన్, కిరణ్ లు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష ్యంగా ఇటువంటి సామాజిక కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## ఎస్ఐఆర్‌పై శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజ్వర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, తహసీల్దార్ రాజయ్య, మాస్టర్ ట్రైనర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక క్షేత్రంగా జనగామకు గుర్తింపు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ప్రాచీన చారిత్రక, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన జనగామ గ్రామంలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం శనివారం విశిష్ట అతిథుల రాకతో సందడిగా మారింది. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు పర్వీన్ కుమార్, భూపాల్, పి.వి. శ్రీనివాసరావు, అయోధ్య రెడ్డి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్, కమిషనర్లకు స్థానిక కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఆలయ సంప్రదాయాల ప్రకారం వారికి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ప్రాంతీయ ప్రజలతో ఉన్న అనుబంధం గురించి కమిషన్ సభ్యులకు వివరించారు. ఆలయ ప్రాచీనత, అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి కనబరిచిన కమిషన్ సభ్యులు దేవాలయ నిర్వహణను అభినందించారు. ఇటువంటి పుణ్యక్షేత్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ శర్మ, గ్రామ పెద్దలు నడిపెల్లి గోపాల్‌రావు, ఏలేశ్వరం శ్రీనివాస్, అరెళ్ల రవితేజ, జనగామ బద్రి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధితో జీవించాలని స్వామివారిని ప్రార్థించిన కమిషన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ డిమాండ్

ఈ నెల 20న ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రవ్యాప్త ధర్నాకు పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని బార్ కౌన్సిల్‌లో నమోదైన ప్రతి న్యాయవాదికి ఆరోగ్య భద్రత కల్పించేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఐలూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ధర్నా ప్రచారంలో భాగంగా గోదావరిఖని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ న్యాయవ్యవస్థకు వెన్నెముకలా పనిచేస్తున్న న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించరాదన్నారు. ముఖ్యంగా అనారోగ్య సమయంలో వైద్య ఖర్చుల భారం న్యాయవాద కుటుంబాలపై పడకుండా హెల్త్ కార్డుల పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధిని బలోపేతం చేయడం, జూనియర్ లాయర్లకు ఆర్థిక భద్రత కల్పించడం, వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ధర్నాను విజయవంతం చేసేందుకు గోదావరిఖని బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐలూ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఉమర్, పట్టణ అధ్యక్షుడు అసంపల్లి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్, పట్టణ కోశాధికారి షన్వాజ్, జిల్లా నాయకులు లింగస్వామి, మహేందర్, సుజాత, అంజలి, తిలక్, కిరణ్, శ్రీకాంత్, ప్రవళిక, సభా, తబస్సుమ్, అయిషా తదితరులతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## జూలపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. మల్లేష్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా బి. మల్లేష్ నూతనంగా బాధ్యతలను స్వీకరించారు. ఈయన గతంలో పెద్దపల్లి రూరల్ ఎస్సైగా విధులు నిర్వహించి, జూలపల్లి కి బదిలీపై వచ్చి,ఈ మేరకు బుధవారం మల్లేష్ నూతనంగా బాధ్యతలను స్వీకరించారు.

## ప్రజాసేవకు ప్రతీక హర్కర వేణుగోపాల్ రావు జన్మదిన వేడుకలు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఏఐసీసీ సభ్యులు హర్కర వేణుగోపాల్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొహమ్మద్ రహీమ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజాసేవను కొనియాడారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం కాంగ్రెస్ నాయకుడు మాదరబోయిన రవి కుమార్ మాట్లాడుతూ, హర్కర వేణుగోపాల్ రావు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న నాయకుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న నిబద్ధత ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోషిక రవి, బొద్దున శ్రీనివాస్, గోపగోని సతీష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత ఎండీ అబ్దుల్లా, శ్రమశక్తి అవార్డు గ్రహీత సత్యం యాదవ్, వెంకటరమణ, కలువల శంకర్, తొర్తి రమేష్, కంది చంద్రయ్య, ఆంజనేయులు, బొద్దున లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యంతో యునైటెడ్ ఫోరం నాయకుల కీలక చర్చలు

పదోన్నతి, పీవీసీ, వైద్య పరీక్షలపై కీలక నిర్ణయాలు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



బుధవారం ఎన్టీపీసీ అధికారులు, కాంట్రాక్టర్లు, కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకుల మధ్య కీలక సమావేశం జరిగింది. ఐ ఎన్ టి యు సి సివియర్ నాయకులు బాబర్ సలీమ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్మికుల సమస్యలకు సంబంధించిన మూడు ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.పీవీసీ అంశంలో ప్రతి విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి వెయ్యి ఐదు వందల రూపాయలు చెల్లించేలా యాజమాన్యం, కాంట్రాక్టర్లతో అంగీకారం కుదిరినట్లు వెల్లడించారు. వైద్య పరీక్షల విషయంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహ పరీక్షల ఆధారంగా ఫిట్‌నెస్ ఇవ్వాలని, ప్రధాన ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం ద్వారా వైద్య పరీక్షలు పూర్తి చేసి ధన్వంతరి కేంద్రంలో ఫిట్‌నెస్ పొందేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.పదోన్నతి విధానం అమలులో జాప్యంపై బాబర్ సలీమ్ పాషా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పారిశ్రామిక శిక్షణ పొందిన వారు, సీనియర్ కార్మికులకు వెంటనే పదోన్నతి విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం కోరిన గడువులోగా అమలు పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.రాబోయే ఒప్పందం కార్మికులకు ప్రయోజనకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికులకు ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యాన్ని యునైటెడ్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు.సమావేశంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు అండగా రెడ్డి సంక్షేమ సంఘం సేవా కార్యక్రమం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



సామాజిక బాధ్యతను చాటుతూ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి చేయూతనందించేందుకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని మల్కాపూర్, న్యూ పోరట్ పల్లి, నర్ర శాలపల్లి, కాజీపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న సుమారు నూట యాభై మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మందల బక్క రెడ్డి, డాక్టర్ కొసన రాఘవరెడ్డి, ముఖ్య సలహాదారు కొలాని కవితా వెంకటరెడ్డి, అధ్యక్షులు చల్లా సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి రవీందర్ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పందిళ్ల గోపాల్ రెడ్డి, బయ్యపు రవీందర్ రెడ్డి, డాక్టర్ వడాల విజయేందర్ రెడ్డి, చందుపట్ల సుధాకర్ రెడ్డి, గుడిపాటి సమ్మిరెడ్డి, కోరండ్ల జనార్దన్ రెడ్డి, ఊట్ల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వం కలిసిన ఆర్టీసీ డిఎం రమేష్

జగిత్యాల బ్యూరో

ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ ని నూతనంగా నియమితులైనటు వంటి జగిత్యాల డిపో మేనేజర్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేశారు

## మూత పడ్డ పాఠశాల పునః ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలములోని రహీంఖాన్ పేట లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు లేక గత మూడు సంవత్సరాల క్రితం మూత పడగా బుధవారం మళ్ళీ పునః ప్రారంభమైంది.గ్రామ సర్పంచ్ కముటం లావణ్య,గ్రామస్తుల సహకారముతో విద్యార్థులు పాఠశాలలో నమోదు అయినట్లు విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.ప్రస్తుతం ఒక ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారని, పాఠశాలకు కావలసిన ఉపాధ్యాయులను విద్యార్థుల నమోదును బట్టి కేటాయిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ,ఏ ఎన్ ఎం,విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## సర్కారు బడిలో చదివితే పథకాల్లో ప్రాధాన్యత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రేపాక ప్రభుత్వ పాఠశాలలోవిద్య నభ్యసించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సర్పంచ్ మల్లేశం స్పష్టం చేశారు. గ్రామ పాలక వర్గం బుధవారం ఏక గ్రీవ తీర్మానం చేశారు.అంతే కాకుండా గ్రామం నుండి విద్యార్థులను తీసుకెళ్ళే ప్రయివేట్ పాఠశాలల వాహనాలను పూర్తిగా నిషేదించాలని తీర్మానించారు.ప్రభుత్వ పాఠశాలల్లోఅన్ని రకాల వసతులు కల్పించామని,మన బడిని మనమే కాపాడుకోవాలని గ్రామస్తులు నిర్ణయించారు.బడి బాట కార్యక్రమంలోభాగంగా గ్రామములో అన్ని వీధులు తిరిగి విద్యార్థుల కోసం తల్లిదండ్రులను సర్పంచ్ తో పాటు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కందికట్కూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు.విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాట్లుడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు.ప్రయివేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నారని సూచించారు.ఈ కార్యక్రమంలోఅమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బొల్గం లక్ష్మి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వల్లంపట్లలో అమ్మ మాట అంగన్వాడి బాట

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలములోని వల్లంపట్ల గ్రామములో బుధవారం అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్భహించారు.కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌఖర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం చిన్నారులకు అక్షరాభ్యస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ చంద్రకళ,వార్డు సభ్యులు మధు,నాగరాజు,వెన్నెల,టీచర్లు చిత్ర రేఖ,దొడ్ల రేఖ, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కంచుకోటలో కవిత పొలిటికల్ బాంబ్

.రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న నేటి జెండా పండుగ్గ!

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాజకీయ యవనికపై మరో హైవోల్టేజ్ డ్రామాకు తెరలేవబోతోంది. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీలో ఎన్నడూ లేని విధంగా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక నేతల మధ్య పొలిటికల్ వార్ ఇప్పుడు సిరిసిల్ల వేదికగా పీక్స్‌కు చేరింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, అన్న కేటీఆర్ సొంత నియోజకవర్గమైన సిరిసిల్లలో.. చెల్లెలు కవిత గురువారం నిర్వహించబోయే పర్యటన రాష్ట్ర రాజకీయాల్లో పెను తుఫాను సృష్టించేలా కనిపిస్తోంది. సాయంత్రం 4 గంటలకు సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో కవిత చేతుల మీదుగా జరగబోయే "టీఆర్ఎస్ జెండా పండుగ" ఇప్పుడు సర్వత్రా హాట్ టాపిక్‌గా మారింది.

### సిరిసిల్ల అంటే కేటీఆర్..

కేటీఆర్ అంటే సిరిసిల్ల అన్నట్లుగా గత కొన్నేళ్లుగా సాగుతోంది. అలాంటి గులాబీ కోటలోకి ఇప్పుడు కవిత నేరుగా ఎంట్రీ ఇవ్వడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందనే చర్చ నడుస్తోంది.

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ వేదికపై నుంచి అన్న కేటీఆర్ వైఖరిని తప్పుబడుతూ కవిత విమర్శలు చేయబోతున్నారా?

తెలంగాణ రాజకీయాల్లో తన ఉనికిని చాటుకునేందుకు సిరిసిల్ల నుంచే కవిత సరికొత్త రాజకీయ అజెండాను ప్రకటించనున్నారా?...అన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. కవిత పర్యటన ఖరారైనప్పటి నుంచి సిరిసిల్ల స్థానిక నేతల్లో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అటు అన్న మాట జవదాటలేక.. ఇటు వస్తున్న చెల్లెలిని కాదనలేక స్థానిక గులాబీ శ్రేణులు సందిగ్ధంలో పడ్డాయి. "కవిత నోటి వెంట ఎలాంటి సంచలన వ్యాఖ్యలు వస్తాయో.. ఆ పొలిటికల్ బాంబులు ఎవరి రాజకీయ భవిష్యత్తును ముంచుతాయోనని కేటీఆర్ అనుచరవర్గం తీవ్ర ఉత్కంఠతో ఎదురుచూస్తోంది." అన్ని పార్టీల కళ్ళు సిరిసిల్ల వైపే!ఈ పరిణామాలు కేవలం ఆ పార్టీ అంతర్గత వ్యవహారంగానే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ సైతం రేపటి సభపై ప్రత్యేక నిఘా పెట్టాయి. ఈ సభ ద్వారా వచ్చే మైలేజ్ ఎవరికి దక్కుతుంది? ఈ కుటుంబ రాజకీయాల ఫైట్ వల్ల లాభపడేది ఎవరు? అనే లెక్కల్లో మిగతా పార్టీలు మునిగిపోయాయి. సిరిసిల్ల వేదికగా సాగబోయే ఈ జెండా పండుగ్గ కేవలం ఒక ఉత్సవం కాదు.. ఇది తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు నాంది కాబోతోంది. సాయంత్రం కవిత చేసే ప్రసంగం రాష్ట్ర రాజకీయాలను ఏ మలుపు తిప్పబోతుందో చూడాలి!

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

జిల్లా ఎస్ పి మహేష్ బి గితే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పేర్కొన్నారు.మండలములోని గాలిపెల్లిలో గల శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని బుధవారం దర్శించుకున్నారు.జాతర సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎల్లమ్మ తల్లి ఆశీసులు పొందారు.జాతర నిర్వాహకులు జిల్లా ఎస్పీ ని శాలువాతో సత్కరించారు.జాతర సందర్బంగా అమ్మ వారి చెంతకు విచ్చేసిన ఎస్పీ మాట్లాడుతూ గాలిపెల్లి గ్రామ రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేకత ఉందన్నారు.మండల ప్రజలే కాకుండా ఇతర జిల్లాల,రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేసి జాతరలో మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.జాతరలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా భక్తులు ఉత్సవములో పాల్గొనాలని కోరారు.అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రాచారి,సీ ఐ నాగేశ్వర్ రావు,ఎస్ ఐ లు అశోక్,లక్పతి,సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి కల సాకారానికి ప్రజా ప్రభుత్వ సాకారం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

గూడు లేని పేదలకు గూడు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు.ముస్తాబాద్ మండలములోని పోతూగల్ గ్రామములో తాటకర్ల పద్మ నూతన గృహ ప్రవేశానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం హాజరయ్యారు.గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించిన లబ్ధి దారులకు కేకే మహేందర్ రెడ్డి నూతన పట్టు వస్త్రాలు అందించారు.ఈ కార్యక్రమములోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్ రెడ్డి,పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు అనమేని రాజు,ఉప సర్పంచ్ కోల కృష్ణ,మాజీ ఎంపీటీసీ బాల కిషన్,మమిండ్ల ఆంజనేయులు,కిరణ్,చంద్ర మోళి,కేసు గాని రాజయ్య,బండారి సాయి, తాటకర్ల మహేష్,వేణు,తిరుపతి నాయకులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు తప్పవని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పెద్ద ఎత్తున వాహనదారులు పట్టుబడ్డారు. పోలీసుల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 69 మందిని బుధవారం పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు కోర్టు మొత్తం రూ. 1,77,000/ (అక్షరాలా లక్షా డెబ్బై ఏడు వేల రూపాయలు) జరిమానా విధిస్తూ న్యాయమూర్తి మేఘన తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అది ప్రాణాంతకమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## ఘనంగా సామూహిక అక్షర అభ్యాసం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

అవునూర్ ప్రాథమిక పాఠశాల ఎల్కేజీ,యుకెజి తరగతులలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు సరస్వతి పూజ చేసి సామూహిక అక్షర అభ్యాసం బుధవారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవి,మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య,ప్యాక్స్ డైరెక్టర్ సతీష్ చందర్, వార్డు సభ్యులు ఏర్పుల శ్రీకాంత్,ప్యారం రేఖ,సురేష్,ఏపీసీ చైర్మన్ జక్కుల పద్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి గౌడ్,సొల్ల క్రాంతి, హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు దూడ మనోహర్,రామాలయ క్యాషియర్ నక్కల శ్రీనివాస్ రెడ్డి,పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన బీసీ సాధికారక సంఘం సభ్యులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



బీసీ సాధికారిక సంఘం ఆధ్వర్యములో బుధవారం స్థానిక ఎస్సై జ్యోతిని శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమములో బీసీ సాధికారిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య,బీసీ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ మేన్గని మనోహర్,బీసీ సంఘం జిల్లానాయకులు తోట దర్మేందర్,మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి జహంగీర్,మండల నాయకులు కదిరే బలామల్లు గౌడ్,మండల ఉపద్యాక్షులు మాచర్ల బాలయ్య,పిట్ల రాజు, ఎండీ సజ్జు,శివరాత్రి రాజు,తూమ్మన పల్లె శేఖర్,పాల్గొన్నారు.